


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
మంగళవారం 03-03-2026 పేజీలు: 22


# కోస్టల్ కారిడార్‌పై అసంతృప్తి.!



★ భూములు కోల్పోతున్న బాధితుల ఆందోళన.. ★ కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు చుట్టూ వివాదాలు ★ తమకు అనుకూలంగా ప్రణాళికలు మార్చడంతో అభ్యంతరాలు ★ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలపై మండిపాటు ★ పెద్దల భూముల పై కారిడార్ లేదు

3వ పేజీలో

## వినూత్నంగా వినతులను స్వీకరించిన కేంద్ర మంత్రి

- రామ్మోహన్ నాయుడు




7వ పేజీలో

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగు వారికి అండగా టీడీపీ

- 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు - సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలన



2వ పేజీలో

# జీవీఎంసీ జప్తు 'అస్త్రం'

✪ పన్ను బకాయిదారులపై కన్నెర్ర ✪ 1.10 లక్షల మందికి జప్తు నోటీసులు ✪ రూ.650 కోట్ల వసూళ్లే లక్ష్యం ✪ ఇప్పటి వరకు రూ.459 కోట్లు రాక ✪ ఈ నెల 31తో ముగియనున్న ఆర్థిక సంవత్సరం ✪ గణనీయంగా పెరిగిన వసూళ్లు ✪ మొండి బకాయిదారులకు 'జప్తు' ముప్పు ✪ శివార్లపై దృష్టి



2వ పేజీలో

# జీవీఎంసీ 'జప్తు' అస్త్రం

**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న వేళ జీవీఎంసీ అధికారులు పన్నుల వసూళ్ల దృష్టి పెట్టారు. నగర అభివృద్ధికి కీలకమైన పన్నుల వసూళ్లలో ఎటువంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా ఆస్తి, నీటి పన్నుల బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమయ్యారు. ఏళ్ల తరబడి పన్నులు ఎగ్గొడుతున్న వారిపై ఇప్పటికే జప్తు అస్త్రాన్ని ప్రయోగించడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత 2025--26 ఆర్థిక సంవత్సరం ఈ నెల 31తో ముగుస్తుంది. సమయం సమీపిస్తున్న నేపథ్యంలో నిర్దేశించుకున్న రూ.650 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవడమే పరమావధిగా అధికారులు పని చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే నోటీసులు జారీ చేసినా స్పందించని వారి ఆస్తులను సీజ్ చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. గత నెలలో పదుల సంఖ్యలో ఆస్తులను సీజ్ చేసినట్లు తెలుస్తోంది. జీవీఎంసీ పరిధిలో మొత్తం 6,02,937 ప్రైవేటు ఆస్తులు ఉండగా, వీటి ద్వారా రూ.570.02 కోట్ల ఆదాయాన్ని రాబట్టాలని అంచనా వేశారు. ఇందులో సుమారు రూ.134.24 కోట్లు గత కొన్ని ఏళ్ల నుంచి పేరుకుపోయిన పాత బకాయిలే కావడం గమనార్హం. వీటితో పాటు ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ), నీటి కనెక్షన్ల ఛార్జీలు కలుపుకుని మొత్తం రూ.650 కోట్లు ఖజానాకు చేరాల్సి ఉంది. గతేడాదితో పోలిస్తే ఈసారి వసూళ్లలో మంచి పురోగతి కనిపిస్తోంది. 2025 ఫిబ్రవరి నాటికి రూ.362.59 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అదే సమయానికి ఆ సంఖ్య రూ.458.9 కోట్లకు చేరింది. అంటే గతేడాది కంటే సుమారు రూ.96.31 కోట్ల అదనపు ఆదాయం ఇప్పటికే లభించింది. పన్ను చెల్లింపులో మొండికేస్తున్న వారిపై అధికారులు ఇప్పుడు రాజీలేని పోరాటం చేస్తున్నారు. మొత్తం 1,36,149 మంది పాత బకాయిదారులను గుర్తించిన అధికారులు, ఇప్పటికే 1,10,136 మందికి జప్తు నోటీసులు పంపారు. అలాగే నీటి పన్ను చెల్లించని 62,290 మందికి కనెక్షన్లు తొలగిస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. సచివాలయ అడ్మిన్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐ), రెవెన్యూ అధికారులు (ఆర్‌ఓ) తెల్లవారుజామున 7:30 గంటలకే క్షేత్రస్థాయిలో ఉండి వసూళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి వారం ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, రోజువారీ పురోగతిని టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నారు. నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ, గాజువాక, పెందుర్తి వంటి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ జోన్లలో భారీగా వెలుస్తున్న అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలతో పాటు ఖాళీ స్థలాల పన్నుల విషయంలో ఎక్కడా ఎగవేత జరగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని ఆదాయం జీవీఎంసీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ఎంతో కీలకం. ప్రస్తుతం ఇంకా వసూలు కావాల్సిన రూ.188.20 కోట్ల బ్యాలెన్స్‌పై అధికారులు కేంద్రీకరించి, మార్చి నెలాఖరు లోపు వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని కృతనిశ్చయంతో ఉన్నారు. పన్ను చెల్లింపుదారులు తక్షణమే స్పందించి జప్తు వంటి చర్యల నుంచి తప్పుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# మహిళా భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం

**- పెందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు**




**పెందుర్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పెందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో పెందుర్తి ప్రభుత్వ హైస్కూల్‌లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "మహిళల భద్రత" మరియు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా వ్యక్తిగత భద్రత, అప్రమత్తత, అనుమానాస్పద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై వివరంగా తెలియజేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఎస్సై పి. లక్ష్మి పోలీస్ శాఖ తరపున కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న నేరాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల భద్రతపై తమ ఆలోచనలు సృజనాత్మకంగా ప్రతిబింబించడం విశేషంగా నిలిచింది. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు మంచి స్పర్శ, చెడు స్పర్శపై స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. మహిళల రక్షణకు పెందుర్తి పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు అండగా సీపీ

**- ముగ్గురికి రూ.1.50 లక్షలు నేరుగా ఖాతాల్లో జమ - బాధితుల బాధను వినిపించి వెంటనే పోలీసులు చర్యలు - ఇప్పటివరకు 132 మందికి రూ.1.06 కోట్ల ఆర్థిక సహాయం**

**పెద గంట్యాడ, మేజర్ న్యూస్:** ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయిన వారికి ఆదరణ గాయపడిన వారికి ఆశాకిరణంగా సహాయక కేంద్రం పోలీస్ శాఖ సేవలకు నగర ప్రజల ప్రశంసలు  వెంటే నిలిచింది. అనుకోని రోడ్డు ప్రమాదం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో ఆందోళన. ఇలాంటి క్లిష్ట సమయంలో హిట్ అండ్ రన్ బాధితులకు అండగా నిలుస్తూ విశాఖ పోలీసులు మానవత్వంతో ముందడుగు వేశారు. రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం చొరవతో గాజువాక, ఆరిలోవ, కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన ముగ్గురు బాధితులకు రూ.50,000 చొప్పున మొత్తం రూ.1,50,000 పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకంగా నగదు జమ కావడంతో బాధితుల కుటుంబాలు ఉపశమనం పొందాయి. పరిహారం ప్రక్రియలో అవసరమైన పత్రాలు సేకరించడం నుంచి చివరి దశ వరకు సహాయక కేంద్రం అధికారులు స్వయంగా మార్గనిర్దేశం చేశారు. "మేము ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితిలో ఉన్నాం. పోలీస్ శాఖ స్వయంగా ముందుకు వచ్చి సహాయం చేయడం మాకు నూతన ధైర్యాన్ని ఇచ్చింది" అని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు హిట్ అండ్ రన్ ఘటనల్లో 27 మంది మృతుల కుటుంబాలకు రూ.54 లక్షలు, 105 మంది గాయపడిన వారికి రూ.52.50 లక్షలు కలిపి మొత్తం 132 మందికి రూ.1,06,50,000 పరిహారం అందించడం విశేషం. బాధితుల పట్ల సున్నితంగా స్పందిస్తూ, వేగవంతంగా చర్యలు తీసుకుంటున్న కమిషనర్ నాయకత్వంపై నగర ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజా సేవలో విశాఖ సిటీ పోలీస్ మరోసారి విశ్వాసాన్ని నిలబెట్టిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## లక్ష్మీవాణిపాలెంలో జనసేన పార్టీ ఉద్యమి (క్రియాశీలక) కార్యక్రమం



**మధురవాడ, మార్చ్ 02, మేజర్‌న్యూస్:** పోతినమల్లయ్యపాలెం లక్ష్మీవాణిపాలెంలో జనసేన పార్టీ ఉద్యమి (క్రియాశీలక ) కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఆదివారం జనసేన అధినేత పవన్కళ్యాణ్ ఆదేశాలతో ఏపీ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి డాక్టర్ సందీప్ పంచకర్ల సూచనలతో 6వ వార్డ్ మహిళా కో ఆర్డినేటర్ గరే సన్నయమ్మ ఆధ్వర్యంలో ఉద్యమి (క్రియాశీలక ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి డాక్టర్ సందీప్ పంచకర్ల సందీప్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒక 83 ఏళ్ళ సురవరపు వీర్రాజు వృద్ధుడు జనసేన పార్టీ పై అభిమానం చాటుకుని 20000 రూపాయలు పార్టీ అభివృద్ధి కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ పంచకర్ల మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ సారథ్యంలో జనసేన చేస్తున్న కార్యక్రమాల ను 6వవార్డులో ప్రజలు అభిమానించి స్వచ్ఛందంగా జనసేన సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బి వి కృష్ణయ్య 8వవార్డ్ అధ్యక్షులు శాఖరి శ్రీనివాస్, పిళ్ళా శ్రీనివాస్, పోతిన తిరుమల రావు, పోతిన శ్రీనివాస్ రావు, పోతిన వెంకటేష్, వీర మహిళలు పోతిన అనురాధ, ప్రమీల, సన్నయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగు వారికి అండగా టీడీపీ

**- 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు - సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలన**

**విశాఖపట్నం, మార్చ్ 02, మేజర్‌న్యూస్:** గల్ఫ్ దేశాల్లో నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ అత్యవసర చర్యలు ప్రారంభించింది. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు వానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత నాలుగు రోజులుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఎన్‌ఆర్‌ఐ టీడీపీ సెల్ నిరంతరం పరిస్థితులను సమీక్షిస్తూ, గల్ఫ్ దేశాల కోఆర్డినేటర్లతో ప్రతిరోజూ టెలికాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సహాయం అవసరమైన ప్రాంతాల్లో తక్షణ స్పందన అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అక్కడి ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ప్రతినిధులు అవసరమైన చోట తాత్కాలిక వసతి, ఆహారం, భద్రతా ఏర్పాట్లు సమన్వయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ  ద్వారా కూడా ప్రభుత్వ సహాయాన్ని ప్రభావితులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదావకాశం ఉన్న ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలింపునకు స్థానికంగా ఉన్న ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కోఆర్డినేటర్లు సమన్వయం చేస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర నివేదికను పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అందజేస్తున్నామని తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం జరిపి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. సహాయం అవసరమైన వారు హెల్ప్‌లైన్/వాట్సాప్ నంబర్లు ల95500 57623, 79978 26882ల ను సంప్రదించవచ్చని, లేదా తెలుదేశం పార్టీ ఇమెయిల్ ద్వారా వివరాలు పంపవచ్చని సూచించారు. సంక్షోభ సమయాల్లో స్పందించే నాయకత్వం రాష్ట్రానికి ఉన్నదని, విదేశాల్లో ఎక్కడ ఉన్నా ప్రతి తెలుగు వానికి తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పల్లా శ్రీనివాసరావు పునరుద్ఘాటించారు.

# ప్రజల సేవలో పోలీసు కమిషనర్..!

**- పోలీసు పీజీఆర్ఎస్ కు 120 ఫిర్యాదులు - ప్రతి ఫిర్యాదు క్షుణ్ణంగా పరిశీలించండి - అధికారులకు స్పష్టమైన ఆదేశాలు - ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం అసలు వద్దు : సీపీ శంఖబ్రతబాగ్చి**





**విశాఖ క్రైం, మార్చి 02, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది.సోమవారం పీజీఆర్ఎస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మొత్తం 120 ఫిర్యాదులను స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు.ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు.సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు.నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు--పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీ లు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# జీవీఎంసీ డ్రైవర్ల సమ్మె

**- 4 గంటలు నిలిచిన వాహనాలు, అధికారులతో చర్చలు**

**పెద గంట్యాడ : మేజర్ న్యూస్:** జోన్లో జీవీఎంసీలో పనిచేస్తున్న పర్మినెంట్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వెహికల్ డ్రైవర్లు జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 5 గంటల నుంచి సమ్మెకు దిగారు. డ్రైవర్ల సమ్మెతో నగరంలోని అన్ని జోన్లలో వాహనాలు సుమారు నాలుగు గంటల పాటు నిలిచిపోయాయి. వాహనాల ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు గడువు ముగిసినా పునరుద్ధరణ చేయకపోవడం, సర్వీసింగ్ చేయని వాహనాలను విధుల్లో నడపాల్సి రావడం వంటి సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 27న గాజువాక జోన్‌కు చెందిన పబ్లిక్ హెల్త్ టిప్పర్ వాహనం ప్రమాదానికి గురై ఒకరు మృతి చెందిన ఘటన నేపథ్యంలో పరిస్థితి ఉద్రిక్తమైంది. ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియజేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఔట్‌సోర్సింగ్ డ్రైవర్ సతీష్‌పై కొంతమంది అధికారులు అనుచితంగా ప్రవర్తించారని యూనియన్ ఆరోపించింది. సంఘటనపై సమగ్ర సమాచారం తెలుసుకోకుండా డ్రైవర్‌ను మానసికంగా వేధించడమే కాకుండా, ప్రమాదానికి పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకోవాలని ఒత్తిడి తీసుకువచ్చారని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షుడు పడాల రమణ తెలిపారు. డ్రైవర్ల పట్ల తరచూ దుర్వ్యవహారం జరుగుతోందని, వాహనాల భద్రతా అంశాలపై నిర్లక్ష్యం కొనసాగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. హెవీ వాహనాలకు హెల్పర్ నియామకం చేయాలని కూడా కోరారు. సమ్మె నేపథ్యంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ నల్లనయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ నరేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్ రాయల్ బాబు తదితర ఉన్నతాధికారులు యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. అధికారుల హామీతో మధ్యాహ్నం సమ్మెను తాత్కాలికంగా విరమించారు.

# కోస్టల్ కారిడార్ పై అసంతృప్తి..!!

**★ భూములు కోల్పోతున్న బాధితుల ఆందోళన.. ★ కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు చుట్టూ వివాదాలు ★ తమకు అనుకూలంగా ప్రణాళికలు మార్చడంతో అభ్యంతరాలు ★ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలపై మండిపాటు ★ పెద్దల భూముల పై కారిడార్ లేదు ★ మధ్యతరగతి భూముల పై కోస్టల్ కారిడార్..! ★ బాధితులకు సరైన న్యాయం చేయాలంటూ డిమాండ్ ★ మొదలైన వ్యతిరేక జ్వాలలు..!**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపాదిత కోస్టల్ కారిడార్ ప్రాజెక్టుపై వివాదాలు చుట్టుముడుతున్నాయి. విశాఖపట్నం పోర్టు నుంచి రుషికొండ, భీమిలి మీదుగా భోగాపురం వరకూ బీచ్ కారిడార్ నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా ఉంది. దీనికి నిధులు ఇవ్వడానికి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గతంలో అంగీకారం కూడా తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించి, ప్రాజెక్టును పట్టాలు ఎక్కించాలని ఆదేశించారు. దీంతో జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) సమగ్ర ప్రణాళిక రూపొందించింది. రవాణా శాఖ ఉన్నతాధికారులు దీనిపై జిల్లా అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) తన మాస్టర్ ప్లాన్-2041లో కారిడార్‌కు సంబంధించిన కొత్త వివరాలు నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచింది. అయితే ఇప్పుడు కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు విషయంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కారణంగా తమకు అన్యాయం జరుగుతుందంటూ కొందరు లబోదిబోమంటున్నారు. దీనిపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు కూడా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. కీలకం కానున్న కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు విషయంలో పలువురు బాహటంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం భీమిలి అలాగే కారిడార్ వెళ్ళింది. అయితే వైసిపి మాజీ రాజ్యసభ సభ్యుడుకి చెందిన భూములకు లబ్ధి చేకూర్చే విధంగా అప్పట్లో అనుకూలమైన మార్పులు, డిజైన్లు చేశారని ఆరోపణలు రావడం జరిగింది. దీంతోపాటు ఇతర అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని ప్లాన్ లో మార్పులు జరిగినట్లు తెలుస్తుంది. ఇప్పుడు ఈ మార్పుల కారణంగానే కొందరుకు సమస్యలు రానున్నట్లు స్పష్టమవుతుంది. రివైజ్డ్ అలైన్మెంట్తో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీచ్ రోడ్ లో భూములు కోల్పోతున్న వాళ్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం కారణంగా చాలామంది బాధితులుగా మారుతున్నారని ఆక్షేపిస్తున్నారు. కైలాసగిరి నుంచి రుషికొండ మధ్య మధ్యలో చాలా స్టార్ హోటల్స్ అలాగే లగ్జరీ రిసార్ట్స్ లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి గతంలో విఎంఆర్డీఏని అనుమతి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అలైన్మెంట్ మార్చకపోతే వాటికి నష్టం జరుగుతుందని ఇంత విశాఖ - భీమిలి మార్గంలో బీచ్ వైపు ఉన్న కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రెండో వైపు రోడ్లు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టడం జరిగింది. దీనివల్ల తమ పూర్తిగా నష్టపోతామని బాధితులు వాపోతున్నారు. అయితే ఇది ఇలా ఉండగాకొత్త ప్రతిపాదనల ప్రకారం విశాఖ పోర్టు నుంచి కైలాసగిరి వరకు ప్రస్తుతం ఉన్న 30 మీటర్ల రహదారిని 40 మీటర్లకు విస్తరించనున్నారు. అక్కడి నుంచి భోగాపురం వరకు రహదారిని 60 మీటర్ల వెడల్పున నిర్మించనున్నారు. ఈ మార్గంలో కొన్నిచోట్ల ఎలివేటెడ్ కారిడార్లు కూడా వస్తాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. విశాఖ నుంచి భీమిలి బీచ్ మార్గంలో ఎక్కడైతే పర్యాటకులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు స్టార్ హోటళ్లు, రిసార్టులు నిర్మించారో.. వాటికి ఈ రహదారి విస్తరణ వల్ల ఇబ్బంది కలగకూడదని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారని చెబుతున్నారు. సాగర్‌నగర్‌లో రాడిసన్ బ్లూ వద్ద 800 మీటర్ల వరకు ఎలివేటెడ్ కారిడార్ వస్తుందని సమాచారం. అదేవిధంగా భోగాపురం వద్ద విమానాశ్రయాన్ని ఈ రహదారిని కలిపే చోట కూడా ఎలివేటెడ్ కారిడార్ వేస్తారని అంటున్నారు. విశాఖ పోర్టుకు చెందిన కంటెయినర్ టెర్మినల్ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకూ 55 కిలోమీటర్ల పొడవున ఆరు వరుసల్లో బీచ్ కారిడార్ వేయనున్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకుల భూములకు లబ్ధి కలిగేలా భీమిలి సమీపాన కారిడార్ అలైన్‌మెంట్ మార్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. భీమిలి పట్టణంలో పురాతన కట్టడాలు దెబ్బతింటాయంటూ నేరెళ్లవలస మీదుగా మళ్లించారు. ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌లో ఆ మార్గం తప్పించి, వేరే మార్గంలో కారిడార్‌ను ప్రతిపాదించినట్టు వీఎంఆర్‌డీఏ వర్గాలు తెలిపాయి. కాగా, భీమిలి నుంచి భోగాపురం వరకూ 19.66 కిలోమీటర్ల పొడవున గ్రీన్ ఫీల్ట్ కారిడార్ వస్తుంది. అంటే ఇది కొత్తగా వేయాల్సిన మార్గం. దీనికి సుమారు 350 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. ఈ మొత్తం కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు రూ.4,315 కోట్లు, నిర్మాణాలకు రూ.1,974 కోట్లు అవసరం అవుతాయని అంచనా.

## - భూములు కోల్పోతున్న బాధితుల తీవ్ర ఆవేదన..

కోస్టల్ కారిడార్ రివైజ్డ్ అలైన్మెంట్ పై అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ వివరిస్తున్న తీరుపై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అభ్యంతరాలు స్వీకరించేందుకు మార్చి 10వరకు గడువు ఇవ్వ గా భూములు కోల్పోతున్న బాధితులు తీవ్ర ఆవేదనకు గురౌతున్నారు. త్వరలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధం అవుతోంది. విశాఖ నుంచి సుమారు 55కిలోమీటర్ల దూరంలో ఎయిర్పోర్ట్ వుండటంతో అనుసంధానం కీలకం. ఇందు కోసం ఆరు వరుసల కోస్టల్ కారిడార్ ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం ప్రతిపాదించింది. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్లో చేర్చి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖలోని కంటైనర్ టెర్మినల్ నుంచి ఎయిర్పోర్ట్ వరకు 70మీటర్ల వెడ ల్పైన రోడ్ల కోసం అలైన్మెంట్ రూపొందించింది. ఐతే, అనేక అభ్యంతరాల నేపథ్యంలో తుది రూపు ఇవ్వక ముందే ప్రభుత్వం మారిపోయింది. ఈ క్రమంలో మాస్టర్ ప్లాన్ పై మరోసారి సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి రివైజ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్, మెట్రో రైలు, హౌసింగ్ ప్రాజెక్ట్స్.. హెల్త్ క్లస్టర్స్, ఎడ్యుకేషన్, ఐటీ,ఏరో హబ్ ఫెసిలిటీస్ పెరుగుతున్న తరుణంలో సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు అమలులోకి తేవాలనేది ప్రభుత్వ నిర్ణయం. రివైజ్డ్ ప్రణాళికల ఆధారంగా కీలక మార్పులు ప్రతిపాదించింది వీఎంఆ ర్డీఏ. తాజా అలైన్మెంట్ ప్రకారం కంటైనర్ టెర్మినల్ నుంచి కైలాసగిరి వరకు 40 మీటర్లు, అక్కడి నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 60 మీటర్లతో రహదారి విస్తరణ ఉంటుంది.ఈ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల భూములు కోల్పోతున్న బాధితులు మాత్రం ఆగ్రహం గానే ఉన్నారు. ప్రభుత్వం తనకు నచ్చినట్లుగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ మనకు అనుకూలంగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ ముందుకు వెళ్లడం పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.




## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఎంపిడిఓ లతో విడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ఎంపీడీవోలు మరియు మున్సిపల్ కమిషనర్‌లతో వివిధ అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా జిలా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా వివిధ మండలాల్లో 10 నుండి 20 ఇండికేటర్ల (సూచికల) ఆధారంగా పనులను సమీక్షించడం జరిగిందని, ఎంపీడీవోలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. వచ్చే సమీక్షా సమయానికి జిల్లా ర్యాంకింగ్‌లో గణనీయమైన మార్పు ఉండాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో మహిళా ఉద్యోగులు మరియు ఏపీఎంల సమన్వయంతో వేడుకలు జరగాలని, మహిళల పట్ల గౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమాలు ఉండాలని, జిల్లా యంత్రాంగం మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు.ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మెటీరియల్ ఎక్స్‌పెండిచర్ వినియోగంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, వచ్చే 27 రోజుల్లోగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం కింద 97% అటెండెన్స్ నమోదు కావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. నిరక్షరాస్యులను చదువు వైపు మళ్లించడంలో కృషి చేస్తున్న ఎంపీడీవోలు మరియు ఏపీఎంలను అభినందించారు. ఇదే ఉత్సాహంతో మరో పది రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరారు. వచ్చే వారం నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిమిత్తం జిల్లాలో ఏర్పాటు చేసిన 108 పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, పారిశుధ్యం ,విద్యుత్ మరియు వైద్య సదుపాయాలు పకడ్బందీగా ఉండాలన్నారు. పోలీసుల ద్వారా భద్రతను పర్యవేక్షించాలని, పరీక్షల సమయంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా నిశితంగా గమనించాలని తాసిల్దార్ మరియు ఎంపీడీవోలకు సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ పి డి శ్రీనివాస్, డి ఆర్డి ఎ, డ్వామా పీడీ లు శచి దేవి, పూర్ణిమ దేవి, డిపిఓ సందీప్, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ సమన్వయ అధికారి మంజుల వాణి, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి వైసీ ఎంపీపీ నర్సింగరావు అండ



**అచ్చుతాపురం, మార్చ్ 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి పెన్షన్ వచ్చేంత వరకు ప్రతి నెల ?4 వేలు ఇస్తానని హామీ ఇచ్చి, నెరవేర్చుతున్నాన కసిరెడ్డి నర్సింగరావు ఆర్థిక కష్టాల్లో ఉన్న కొమ్మోజీ అచ్చిబాబు కుటుంబానికి అండగా వైస్ (ఎంపీపీ) జనసేన పార్టీ కసిరెడ్డి నర్సింగరావు సహాయానికి జతలు తెలుపుతూ అ కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

# పట్టణం నడిబొడ్డున వంద కోట్లు విలువగల భూ కుంభకోణం

**– దేవాదాయశాఖ భూమికి రెవెన్యూ ఉద్యోగులు ఎసరు? – చిత్తశుద్ధి ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి – ఆస్తులు అన్యాక్రాంతం అవుతుంటే ఎండోమెంట్ అధికారులు ఏం చేస్తున్నారు? – కనీసం బోర్డులు కూడా పెట్టలేరా? – ప్రజా క్షేత్రంలో వైసీపీ పోరాటం**



**అనకాపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్:** పట్టణం నడిబొడ్డున రూ.వంద కోట్లు విలువగల భూ కుంభకోణం సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములను నిస్సిగ్గుగా ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రికా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నార్త్ –2 సర్వే నంబరు 1539/5లోని సెంట్లు దూరి కామమ్మ అనే అసామి 1915లో బ్రాహ్మణుల సత్రం నిర్వహణకు దానం చేయగా దేవాదాయశాఖ ఆ భూములను కన్యకా పరిమేశ్వరీ అమ్మవారి దేవస్థానానికి అప్పగించింది. అనకాపల్లి బెల్లం మార్కెట్ ఎర్పాటు సమయంలో 1.38 ఎకరాలు పోగా మిగిలిన 1.11 ఎకరాల భూమి గాలికొదిలేశారని, కౌలుదారు పట్టా ఉంటే రెవెన్యూ రికార్డుల్లో యాజమానిగా ఎలా వెబ్ ల్యాండ్ లోకి ఎక్కిస్తారని, కౌలు రైతు యజమాని ఎలా అయ్యాడని ప్రశ్నించారు. దేవాదాయశాఖ పరిధిలో అనగా 22సీలో ఉన్న భూమిని జిల్లా కలెక్టర్ 22ఏ లోకి ఎవరి మేలుకోరి 2025 సెప్టెంబర్ నెలలో మార్చమని ఆదేశాలు జారిచేశారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే కూటమి ప్రభుత్వంలో భూములను అన్యాక్రాతం చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వ పెద్దలు, జిల్లా కలెక్టర్ కుమ్మక్కై పక్కా వ్యూహంతో ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేస్తారా అని దుయ్యబట్టారు. నిబద్ధత ఉంటే ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కూటమి నాయకులు కూడా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ భూముల రక్షణకు పోరాడాలని, ఈ వ్యవహారం పై సీబీఐ ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేసారు. అనంతరం పార్లమెంటరీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త బోడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని, రాష్ట్రంలో ప్రభుత్వం డైవర్షన్ రాజకీయం ప్రదర్శించినట్లుగా అనకాపల్లిలో రెవెన్యూశాఖ రోడ్లెక్కి ర్యాలీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల అన్యక్రాతంపై మంగళవారం జిల్లా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలో వైసీపీ పోరాటం చేస్తోందని ప్రకటించారు. సదరు స్థలాన్ని సందర్శిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి గోవింద, యువజన విభాగం నాయకులు మలసాల కుమార్ రాజా, దంతులూరి దిలీపు కుమార్, కేఎం నాయుడు, వైసీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లిలో వైసీపీ హవా!

**– కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పుతున్న వైసీపీ నేత – సహ'కారా'లు అందిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు**




అనకాపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్: ఆ గ్రామంలో కూటమి నాయకులు లేరా? లేక ఉన్నా జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే ఛావ లేకన. జిల్లాలోని బుచ్చయ్యపేట మండలం పోలేపల్లి గ్రామంలో చుక్కా లింగరాజు అనే వ్యక్తి తనకు గల సర్వే నెంబర్ 100/4 లో 48 సెంట్లు భూమిని 2003లో కంఠంరెడ్డి వెంకట నారాయణకు విక్రయించారు. నాటి నుంచి ఆ స్థలంలో నారాయణ పశువుల పాక వేసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే పక్కనే గల సర్వే నెంబర్ 100/3 లో లింగరాజు కు 4.80 ఎకరాల భూమి ఉంది. సదరు భూమిని 2004 లో రెడ్డి రామానాయుడుకు అమ్మకం చేశారు. తరువాత ఆ భూమి ముగ్గురు చేతులు మారింది. 2021లో ముందు అమ్మకం జరిగిన 48 సెంట్ల భూమిలోకి కొందరు దౌర్జన్యంగా ప్రవేశించి అక్కడ ఉన్న పశువుల పాకకు నిప్పటించి భూ యజమానిని భయభ్రాంతులకు గురిచేసారని, దీంతో భూ యజమాని వెంకటరమణ చోడవరం కోర్టును ఆశ్రయించి ఇంజెక్షన్ ఆర్డర్ పొందారు. అయితే ఇంజెక్షన్ ఆర్డర్ ను బేఖాతరు చేస్తూ ప్రొక్లయిన్ ను తీసుకువచ్చి ఫెన్సింగ్ పడగొట్టి లే అవుట్ కోసం చదును చేసే యత్నాలు మొదలుపెట్టడంతో బాధిత రైతు వెంకటరమణ స్థానిక పోలీసులతో పాటు జిల్లా ఎస్పీ ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తాజాగా మరోసారి కబ్జాదారులు దౌర్జన్యంగా సైట్ లోకి ప్రవేశించి ఇంటి నిర్మాణం చేపట్టడంతో బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు.

**– పూర్తి సహాయ సహ 'కారా'లు అందిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు**

రాష్ట్రంలో వైసీపీ పాలన పోయి సుమారు రెండేళ్లు గడుస్తున్నా పోలేపల్లి గ్రామ విషయంలో అధికారులకు ఇంకా వైసీపీ మత్తు వదిలినట్టు లేదు. మరి ఆ మండలంలో సరియైన కూటమి నేతలు లేక ఇంకా వైసీపీ నాయకులకు పోలీస్, రెవెన్యూ అధికారులు పాద 'సేవ' చేస్తున్నారా అన్న సందేహం జిల్లా స్థాయిలోని కూటమి నేతలకు కలుగుతోంది. సుమారు రెండేళ్లుగా సాధారణ రైతును ఇంతలా ఇబ్బంది పెడుతుంటే కనీసం మానవత్వానికైనా అధికారులు స్పందించకపోవడం శోచనీయం. పోలీసులకు పలుమార్లు బాధితులు ఫిర్యాదు చేసినా వారెందుకు స్పందించలేదు ? రెవెన్యూ, పోలీస్ వర్గాలు ఇరు వర్గాలను పిలిపించి బైండోవర్ చేయాలి కదా? వైసీపీ నాయకులకు రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు కొమ్ముకాయడంలో వాస్తవమెంత? దీనిపై సమగ్ర విచారణ చేసి అక్రమణదారులపై క్రిమినల్ ప్రోసీడింగ్స్ కు ఆదేశాలు జారీ చేయాలని భాధితులు వేడుకొంటున్నారు.




# రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన



**నెల్లిమర్ల, మార్చి 2, మేజర్ న్యూస్ :** రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. మండలంలోని దన్నానపేటలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఆమె అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పాసు పుస్తకాల్లో రైతుల పేర్లు, భూమి విస్తీర్ణం వివరాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా తప్పులు దొర్లితే వెంటనే సరిచేసి అర్హులైన ప్రతి రైతుకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో క్లస్టర్ లీడర్లు, అబ్జర్వర్లు రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాప్యం లేకుండా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతుల భూములకు పూర్తి స్థాయి రక్షణ కలుగుతుందని, ఇకపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పక్కాగా రికార్డులు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె శ్రీకాంత్, టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, కూటమి నాయకులు గేదెల రాజారావు, చనమల్లు వెంకట రమణ, సర్పంచి గేదెల చిరంజీవి, ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, చందక చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- కుళాయి, ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలి - సమీక్ష సమావేశం లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**

**బొబ్బిలి, మార్చి 02: మేజర్ న్యూస్ :** రానున్న వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీరు కి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బంది ని ఆదేశించారు. ఈ మేరకు అన్ని సచివాలయాల వార్డు ఎమినిటీ సెక్రటరీలు, పైప్ లైన్ ఫిట్టర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో రానున్న వేసవి దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద అన్ని మోటర్లు, బోర్ వెల్స్ మరియు ట్రాన్స్‌ఫార్మర్ వినియోగంలో ఉండేలా చూసుకోవాలని, నదిలో ఉన్న నీరు ఇన్ఫిల్ట్రేషన్ బావులకు వెళ్లేలా ఛానల్ తవ్వించాలని, వార్డులలో త్రాగునీటి సరఫరా జరిగేటప్పుడు ఆయా వార్డుల సెక్రటరీలు మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు అందు బాటులో ఉండి వాటర్ క్వాలిటీ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. అలా హాజరుకాని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని తీవ్రంగా హెచ్చరించారు.



ఏవైనా పైపులైన్లు డ్రైన్ లలో ఉన్నట్లు గుర్తించి వాటిని వెంటనే మార్పు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెండర్ స్థాయిలో ఉన్న పనులను వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి దీపాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏవైనా మరమ్మతులకు గురైనట్లు గుర్తిస్తే వాటికి వెంటనే మనమత్తులు చేయించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో కుళాయి పన్నుల వసూళ్లు వేగవంతం చేసి పురపాలక సంఘ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని ఆదేశించారు.

# మహిళలు అన్నిరంగాల్లో ముందజలో ఉండాలి

**- బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్**




**రామభద్రపురం, మార్చి 2(మేజర్ న్యూస్) :** మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్ కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూసాయవలస కస్తూరిబా పాఠశాలల్లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. మహిళల క్రమశిక్షణా, బలంతోనే కుటుంబాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థినిలు క్రమశిక్షణతో విద్యనేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఇటీవల కాలంలో సెల్ కల్చర్ హడావిడి చేస్తోంద ని, దానికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే విద్యార్థినిల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, తప్పుడు పనులు చేసినా సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే మహిళలు వ సూఢనమ్మకాలు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, డిబేట్, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. స్థానిక బైపాస్ రోడ్డు వద్ద భారీ ఎతు మైన మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ ఆర్.అప్పారావు, స్థానిక జెడ్పీస్కూల్ హెచ్ఎం వంగపండు గోపాలరావు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.



## వంద శాతం ఇంటిపన్నులు వసూళ్ళు చేయాలి



**చీపురుపల్లి మార్చి 2 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి డివిజన్ పరిధిలో గల అన్ని మండలాలు ఇంటిపన్నులు, పన్నేత్తర వసూళ్లను పూర్తి చేయాలి అని డీడీఓ కొత్తకోట హేమసుందరరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో చీపురుపల్లి మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో సమావేశం సోమవారం నిర్వహించారు. ఎక్కడైతే ఇంకా పంచాయతీలు వెనుకబాటులో ఉన్నాయో, ఆయా మండలాలు ఎక్కువ బృందాలను నియమించుకుని లక్ష్యాలు పూర్తిచేయాలని కోరారు. ప్రజలు సహకరించి వెంటనే ఇంటి పన్నులు కట్టాలని, తద్వారా గ్రామ ఆదాయాలు పెంచి మంచి సౌకర్యాలు కల్పనకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో ఎంపిడిఓ ఐ.సురేష్, డిప్యూటీ ఎంపిడిఓ అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో నేడు రామతీర్థం ఆలయాలు మూసివేత



**నెల్లిమర్ల, మార్చి 2, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలోని ఆలయాలను మంగళవారం మూసివేస్తామని ఈవో వై శ్రీనివాసరావు తెలిపారు. పాల్గుణ శుద్ధ పౌర్ణమి సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాలను మూసివేస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం 9.30 నుంచి రోజంతా భక్తులకు దర్శనాలకు అవకాశం ఉండదన్నారు. చంద్రగ్రహణం పూర్తి అయిన తరువాత ఆలయ సంప్రోక్షణ చేస్తామని, బుధవారం యథావిధిగా ఆలయాలు తెరుస్తామని తెలిపారు.

## ఎంపీ చేతుల మీదుగా చెక్కు పంపిణీ



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శాస్త్ర చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆరోగ్య సంజీవని లాంటిదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పూసపాటి పాలెం గ్రామానికి చెందిన రౌతు నరసింగరావు అనారోగ్యంతో బాధపడుతూ శాస్త్ర చికిత్స చేయించు కోవడంతో ఆరోగ్యశ్రీ కింద సీఎం రిలీఫ్ ఫండ్‌కు బాధిత కుటుంబం దరఖాస్తు చేసుకుంది. దీనితో నరసింగరావుకు రూ.30 వేలు మంజూరు కావడంతో ఆ చిక్కును విజయనగరం అశోక్ బంగ్లాలో బాధిత కుటుంబానికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం తెదేపా జిల్లా అధ్యక్షుడు రౌతు స్వామి నాయుడు కూడా పాల్గొన్నారు.

## పైపు లైన్‌కు మరమ్మత్తులు చేపట్టిన యువ నాయకుడు



**తెర్లాం మార్చి 1 మేజర్ న్యూస్ :** ఒపాముల వలస గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇంటింటి కుళాయి పైపు లైన్ చెడి పోవడంతో గ్రామ ప్రజలు తాగునీటికి పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు సరిచేసిన క్రమంలో జే.సి..బి తవ్వడం వలన పైపు లైన్ పోయింది. దాంతో గత కొన్ని రోజులుగా మంచి నీటి కష్టాలు వచ్చాయి. అయితే విషయం తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు అమరపు సురేష్ తమ సొంత నిధులు వెచ్చించి పైపు లైన్ మరమత్తులు చేసి ప్రజలకు దార్తిని తీర్చడంతో ప్రజలు తమ ఆనందం వ్యక్తం చేశారు.

## వీఎంఆర్డీఏలో పనులు ప్రగతిపై సమీక్ష




**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ చేపడుతున్న పనుల ప్రగతిపై సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్, డివిజన్ల వారిగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తయిన లేఅవుట్ల స్థలాలను ఆక్షన్ ద్వారా విక్రయించి సంస్థకు ఆర్థిక పరిపుష్టి చేకూరేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని, అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని, నిర్దేశించిన కాలపరిమితిలోగా పనులను ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కలసికట్టుగా చేరుకొని పురోగతిని సాధిద్దామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, మాట్లాడుతూ బృహత్ ప్రణాళిక రహదారుల నిర్మాణంలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని, రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న యజమానులకు టీడీఆర్ పంపిణీ చేసే విధంగా జీవీఎంసీ అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అదేసమయంలో సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరవ ఎస్టీపిని అకస్మిక తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధి పెందుర్తి జోన్ లో గల నరవ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా కమిషనర్ ముందుగా స్కాడర్ రూమ్ నుంచి మురుగునీరు శుద్ధి చేయు విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. తదుపరి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అంతా కలియతిరిగి పరిశీలించి అక్కడ జరుగుతున్న మురుగు నీటి శుద్ధి చేసే విధానాన్ని స్వయంగా కంప్యూటర్ ద్వారా తిలకించి కొన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఎన్ని యంత్రాల ద్వారా నీటిని శుద్ధి చేస్తున్నారని అధికారులను ఆరా తీయగా కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ కమిషనర్ కు వివరాలను తెలిపారు. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున పలు పనుల పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఆయా పనులను నిర్ణీత కాలంలో చేపట్టి పూర్తి చేసేందుకు గాను పలు స్థలం కేటాయింపు సమస్యల నిమిత్తమై రైల్వే అధికారులకు లేఖ వ్రాయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు., ఈ పర్యటనలో మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్వాహకులు పలువురు ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

**– క్లాప్ వాహనాలపై విజిల్స్ సౌండ్ తప్పనిసరిగా అమర్చాలి**

**– జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అశ్రద్ధ వహించకుండా రోడ్లు, కాలువలు, ఫుట్పాత్ లు నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణకు వచ్చే క్లాప్ వాహనాల రాకపోకలను గమనించేందుకు ప్రజల అవగాహన కొరకు క్లాప్ వాహనాలకు విజిల్స్ సౌండ్ సిస్టమ్ తప్పనిసరిగా అమర్చి అమలు చేయాలని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నార్త్ జోన్ 42వ వార్డు పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం వహించకుండా ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య అధికార్లను ఆదేశించారు. తాటిచెట్లపాలెం, న్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడం గమనించి, ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగిస్తున్నప్పటికీ మరల యధా స్థితిలో ఆక్రమణలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని సౌత్, నార్త్ జోనల్ కమిషనర్లను కమీషనర్ వాకిటాకీ ద్వారా ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరిస్తున్న క్లాప్ వాహనాలపై విజిల్ సౌండ్ లేనందున ప్రజలకు చెత్త తీసుకెళ్లే వాహనం వచ్చిందని ఎలా తెలుస్తుందని , ప్రజలు క్లాప్ వాహనాలను గమనించేందుకు తప్పనిసరిగా ప్రతి క్లాప్ వాహనానికి విజిల్స్ సౌండ్స్ సిస్టమ్ అమర్చి వినియోగించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ ను వాకిటాకీ ద్వారా ఆదేశిస్తూ పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో వార్డు శానిటేషన్ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# బాల్యం కేంద్రాలకు దాతలు సహకరించండి

**– దాతలకు బాల్యం చిన్నారులచే కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహణ – జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న 30 బాల్యం కేంద్రాలలో 2025 – 26 విద్యా సంవత్సరం గాను అవసరమయ్యే మౌలిక సదుపాయాల అందించిన దాతలకు జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల చిన్నారులు ద్వారా దాతలకు కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించినట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాలకు ప్రధాన దాతృ సంస్థ స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కె.సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య లకు, జీవీఎంసీ బాల్యం మాజీ ప్రాజెక్టు ఆఫీసర్ కాపుగంటి విజయకుమార్ కు, జీవీఎంసీ కమిషనర్ కమిషనర్ కేతన్ గార్గ్ లకు చిన్నారులు కృతజ్ఞతలుగా గులాబీ మొక్కలు , థాంక్ యూ సార్ స్మారక చిహ్నాలను అందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ థాంక్స్ గివింగ్ లెటర్ ద్వారా సి ఎస్ ఆర్ పరిధిలో బాల్యం విద్యా కేంద్రాలకు వివిధ సంస్థలు అందిస్తున్న మద్దతు పేద, నిరుపేద చిన్నారుల భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కె. సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ తెలియజేశారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న దాతృ సంస్థల సహకారంతో బాల్యం కేంద్రాలు కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని సమాజంలో అన్ని వర్గాలు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు వచ్చి బాల్యం కేంద్రాలలో ఉన్న చిన్నారులకు చేయూత ను అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. బాల్యం విద్యా కేంద్రాల అభివృద్ధికి దాతల నుండి సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చి విద్యా కేంద్రాల్లో అవసరమగు మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన సామాగ్రిని సమకూర్చేలా విద్యా కేంద్రాలను నిర్వహణ చేపట్టాలని బాల్యం ప్రాజెక్టు అధికారి హెచ్ శంకర్రావుకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలు బాల్యం విద్యా కేంద్రాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బాల్యం ప్రాజెక్టు అధికారి హెచ్. శంకర్రావు, బాల్యం ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ లో 103 వినతులు

**– విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 103 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 103 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 16, ఈస్ట్ జోన్ కు 22, వెస్ట్ జోన్ కు 04, నార్త్ జోనుకు 18, సౌత్ జోన్ కు 08, పెందుర్తి జోన్ కు 13, గాజువాక జోన్ కు 10 జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఒ అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 16, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగు విభాగమునకు 19, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 103 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జోన్ల జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మాట్లాడుతూ పలు జోన్లలో పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు పరిష్కారం ఆలస్యంపై వివరణ కోరుతూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే వస్తున్న ఫిర్యాదులే మరలా నమోదు కావడంపై ప్రత్యేక దృష్టి సారించి అటువంటి వాటి పై ఫిర్యాదుదారులతో సంప్రదించి వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, జాయింట్ డైరెక్టర్ విజయభారతి,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. ప్రసన్న వాణి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్ద పీట

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- 22 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**

**నందిగాం, మార్చి 02, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పటివరకు 3 వందల మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల ను ఆర్థిక సహాయం కింద అందించిన విషయం విధితమే. ఈ సందర్భంగా 22 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 19 లక్షల నగదు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు.

### - లబ్ధిదారుల వివరాలు

కోటబొమ్మాళి మండలంలో మక్కా శ్రావ్య రూ.25,350, నేతింటి అప్పన్న రూ.18,819, తిల్లంగి లక్ష్మణరావు 41,084, దాసరి రాము రూ.62,348, నందిగాం మండలంలో బి.గంగమ్మ రూ.42,200, వై. కృష్ణా రావు రూ.60 వేలు, జె. పూర్ణచంద్రరావు రూ.42,205, కొన్ని తరుణ్ రూ.43,018, సంతబొమ్మాళి మండలంలో ఎస్. సాయి కుమార్ రూ.41,588, చింతల రాజులు రూ.41,869, బి. హేమ లత రూ.137884, పిట్ట అప్పన్న రూ.116465, చల్లా వేనమ్మ రూ.66571, మెండ భాస్కరరావు రూ.20 వేలు, మెండ వైకుంఠ రావు రూ.40,350, అల్లు అప్పయ్య రూ.20,524, కర్రి షణ్ముఖ రావు రూ.30,514, టెక్కలి మండలంలో లమ్మత సాయి కుమార్ రూ.305258, పప్పల కళ్యాణి రూ.501764, జె. జగ్గారావు రూ.40447, నరసన్న పేట నియోజక వర్గంలో కె.సావిత్రి రూ.80228, రావాడ కృష్ణా రావు రూ.98944 వైద్య ఖర్చులకు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

### - మత్స్యకార కుటుంబానికి 5లక్షల ఆర్థిక సాయం అందజేత

మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. జీవనాధారమైన సముద్ర వేటకు వెళ్లి ప్రమాదవసత్తు మరణించిన




కోటబొమ్మాళి మండలం పిట్టబాని పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు గొర్లె రామారావు కుటుంబానికి మత్స్యకారుల సేవలో భాగంగా రూ.5 లక్షల చంద్రన్న మత్స్యకార బీమా నగదు చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తుందని అన్నారు.

### - స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఆశయమని మంత్రి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తిని పల్లెలకు సైతం విస్తరింపజేసేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచన చేసింది. అందులో భాగంగా స్వచ్ఛ రథం ప్రవేశపెట్టి ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందనని అన్నారు. నందిగాం మండలం కాపు తేంబూరు గ్రామానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసి ఎస్ అధ్యక్షులో కింజరాపు హరిప్రసాద్, ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు చింతాడ చంద్రశేఖర్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజ్ పాత్రో, తదితరులు పాల్గొన్నారు.






# వినూత్నంగా వినతులను స్వీకరించిన కేంద్ర మంత్రి




**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిల్లీ నుండి వినతులు స్వీకరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.- నేరుగా డిల్లీలో ఉన్న కేంద్ర మంత్రితో మాట్లాడి తమ బాధలు చెప్పుకున్న శ్రీకాకుళం వాసులు.- భవిష్యత్ లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయనున్నరామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం**

**శ్రీకాకుళం, మార్చి 02, మేజర్‌న్యూస్** : కేంద్ర పౌరవిమానయన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు.. సోమవారం నాడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపేవిధంగా వర్చువల్ విధానంలో ఆన్లైన్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం నాడు శ్రీకాకుళం నగరం ఎనబై అడుగుల రహదారిలోని క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా ప్రజలు వినతులు అందించగా.. డిల్లీలోని తన కార్యాలయం నుండి రామ్మోహన్ నాయుడు వినతులను స్వీకరించారు. వర్చువల్ విధానంలో బాధితులతో మాట్లాడుతూ.. ఓపికగా వారి సమస్యను తెలుసుకుంటూ.. అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్యను చేరవేస్తూ పరిష్కారానికి ఆదేశించారు. మొత్తంగా ఉదయం 10:30 గంటలకు ఈ ఆన్లైన్ గ్రీవెన్స్ కార్యక్రమం ప్రారంభం కాగా.. మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగింది. మొత్తంగా 56 మందితో రామ్మోహన్ నాయుడు నేరుగా మాట్లాడి.. వారి సమస్యలను ఒడ్డుకు చేర్చారు. కేంద్ర మంత్రి స్థాయిలో నిత్యం హస్తినలో క్షణం తీరిక లేకుండా గడిపే రామ్మోహన్ నాయుడు.. తాజా కార్యక్రమం ఆన్లైన్ గ్రీవెన్స్ ద్వారా.. ప్రజా సమస్యలను మరింత వేగవంతమైన పరిష్కారం దొరుకుతుందని జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఈ ఆన్లైన్ గ్రీవెన్స్ కార్యక్రమం మరింత విస్తృతం చేస్తామని, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంతో పాటు, ఏడు నియోజకవర్గాల్లోని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో సైతం గ్రీవెన్స్ అందుకునే ఏర్పాటు చేస్తామని తెలిపారు. సామాన్య ప్రజల సమస్యలను మరింత ప్రాధాన్యం ఇస్తూ.. వేగవంతమైన చర్యలకు కార్యాచరణ సిద్ధం చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# పారిశుధ్యంపై జేసీ మెరుపు తనిఖీలు

**- తెల్లవారుజామున 5:30 కే క్షేత్రస్థాయిలో హాజరు పరిశీలన- కాలువల్లో పూడిక తీయకపోతే సహించేది లేదు: ఫర్మాన్ అహ్మద్ ఖాన్- ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు.. - షాపులకు డస్ట్‌బిన్ తప్పనిసరి**

**శ్రీకాకుళం, మార్చి 2 మేజర్ న్యూస్:** నగరంలో డయేరియా కట్టడి లక్ష్యంగా పారిశుధ్య నిర్వహణను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకే రైతు బజారుకు చేరుకున్న ఆయన, పారిశుధ్య కార్మికుల హాజరును స్వయంగా పరిశీలించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అక్కడి నుంచి నేరుగా అరసవెల్లి వెలమ వీధి, గొంటి వీధి, పుణ్యపు వీధి సచివాలయాల పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు.కాలువల్లో పూడికపై సీరియస్:పర్యటనలో భాగంగా కాలువల్లో పేరుకుపోయిన పూడికను చూసి జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా పూడికను పూర్తిస్థాయిలో తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడాన్ని గమనించిన ఆయన, తక్షణమే ఆ వ్యర్థాలను తొలగించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలకు రక్షణ గోడలు నిర్మించుకుని, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. 'వేకెంట్ ల్యాండ్ టాక్స్' విధించడంతో పాటు, ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచని యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.నియమాలు పాటించని షాపులకు జరిమానా:వ్యాపార సంస్థల నిర్వాహకులు రోడ్లపై చెత్త వేయడాన్ని జేసీ తీవ్రంగా పరిగణించారు. ప్రతి షాపు వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను సేకరించే బండ్లు వచ్చినప్పుడు మాత్రమే వాటికి అందజేయాలని ఆదేశించారు. రోడ్లపై చెత్త వేసే దుకాణదారులకు భారీగా జరిమానాలు విధించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే ఎంతటి వారైనా వదిలేది లేదని, ప్రతి రోజూ తెల్లవారుజాము నుంచే పారిశుధ్య పనులు యుద్ధప్రాతిపదికన సాగాలని జేసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.






## రామాలయ అభివృద్ధికి పల్లా కొండలరావు ఆర్థిక సాయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణం వడమ గ్రామంలో వేంచేసి ఉన్న రామాలయ అభివృద్ధికి పాలకొండ టిడిపి నేత పల్లా కొండలరావు తనవంతు సహకారంగా 20 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తరతరాల నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి గ్రామంలో రామాలయం ఉండటం మన సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. ఏటా శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులంతా కలిసి స్వామివారికి ఎంతో భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించి, భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొండలరావు కొనియాడారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తనవంతు సాయం అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈయనతో పాటు అంపోలు శ్రీను వున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

### ఫిర్యాదుదారులు సమస్యలపై చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



**పార్వతీపురం, మార్చి 2, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారంజిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుగ అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, డిసిఆర్బీ ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

- సీతానగరం ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి
- నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు



**సీతానగరం, మార్చ్ 2, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నాటు సారా తయారు చేయడంతో పాటు రవాణా చేయడం మరియు విక్రయించడం చట్టరీత్యా నేరమని సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి అన్నారు.మండల పరిధి లోని పెదభోగిలా పంచాయతీ పరిధి బుడ్డిపేట గ్రామంలో నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడు తూ నాటు సారా సేవించడం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు.ఈమేరకు గ్రామాల్లో నాట్ సారా తయారు చేయడం రవాణా చేయడం మరియు విక్ర యిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా నాటుసార అమ్మితే వివరాలు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో నాటు సారా మరియు మద్యం విక్రయాలు చేపడితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902373 మొబైల్ నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

### – పిజిఆర్ఎస్ వ్యవస్థ మరింత బలోపేతం – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి





**పార్వతీపురం, మార్చి 2 (మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తితో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసమే ఆయా మండలాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ కు వచ్చే ఫిర్యాదులు చాలా సున్నితమైనవని వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు చురుగ్గా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని పేర్కొన్నారు. అర్జీదారుని సమస్య పూర్తిగా పరిష్కారమైందా లేదా అనేది ఫీల్డ్ విజిట్ చేసి ధృవీకరించాలన్నారు.పిజిఆర్ఎస్ పోర్టల్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలోగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చూపిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

**పిజిఆర్ఎస్ దరఖాస్తుల్లో కొన్ని.. :** వీరఘట్టం గ్రామ అందవరపు వీధిలో కాలువ మురికి నీరు రోడ్డు మీదకి వస్తుందని దాని వలన వృద్ధులు, పసి పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కె. చందర్రావు, గ్రామస్తులు కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగి పల్స్ ఫిట్నెస్ జిమ్ అగ్ని ప్రమాదానికి గురైందని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఎస్.సామ్యూల్ రాజు, ఎస్.వివేక్ దరఖాస్తు అందజేశారు. రెవెన్యూ దరఖాస్తుల్లో కొన్నిలిసీతానగరం మండలం బూర్జ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 173/1,3 లో ఉన్న భూమిని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని ఇ. గజపతిరావు దరఖాస్తు సమర్పించారు. సర్వేనెంబర్ 109 లో ఉన్న స్థలాన్ని వేరే వాళ్ళు ఆక్రమణ చేసి ఉన్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలి పార్వతీపురం మండలం చినబొండపల్లి గ్రామానికి చెందిన పి.అన్నం నాయుడు అర్జీ అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమణలపై ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృష్ణపల్లి ప్రజలు ఫిర్యాదు




**పార్వతీపురం,మార్చి2, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం కృష్ణపల్లి పంచాయతీలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు విజ్ఞప్తి చేశారు. సోమ వారం కృష్ణ పల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసి భూ ఆక్రమణలు అక్రమ కట్టడాలకు సంబంధించిన వివరాలను ప్రజలు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆక్రమణలు, అక్రమ కట్టడాల ప్రదేశాలను ప్రజలతో కలిసి పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది, వీఆర్వోతో మాట్లాడి అక్రమాలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను, అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలను తెలుసుకోవాలని ఆదేశించారు. చట్టపరంగా వారికి నోటీసులు ఇప్పించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఆ తర్వాత గ్రామస్తులతో చర్చించి ఇంతవరకు ఇంటి స్థలాలను పొందని వారికి న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారికి హామీ ఇచ్చారు.

## అర్ధలి గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం అర్ధలి గ్రామంలో సోమవారం పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా ఎమ్మెల్యే మంజూరు చేసిన 9 లక్షల రూపాయలతో సిసి రోడ్‌కు సోమవారం పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిమ్మక జయకృష్ణ మా స్వంత గ్రామము అర్ధలి, పాలకొండ మండలము,పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నటువంటి విధానానికి నియోజకవర్గ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పాలకొండ ఎంపీపీ బొమ్మాలి భాను సుధాకర్ తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు పొగిరి వెంకటరమణ, అర్ధలి పంచాయతీ మాజీ సర్పంచ్ బొమ్మాలి ఆదినారాయణ, కూటమి నాయకులు బొమ్మాలి సురేష్, రాగోలు పాపారావు, డోల గోపి, బొమ్మాలి బంగారు బాబు, బొట్ట రాము, బొమ్మాలి తోటయ్య, లాస కృష్ణ, కుప్పిలి నాని బాబు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ కోర్స్‌లో శిక్షణ



**నెల్లిమర్ల, మార్చి 2, మేజర్ న్యూస్ :** పీఎం ఉషా ఆధ్వర్యంలో నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలవిద్యార్థినులకు సోమవారం కరాటే సెల్ఫ్ డిఫెన్సె శిక్షణ ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ డి.అప్పారావు పర్యవేక్షణలో విద్యార్థినులకు 30 రోజులు పాటు శిక్షణ ఇస్తునట్లు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ బాకూరు పాండు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ జైపాల్ రావు, పి.రూపవాణి, కంప్యూటర్ విభాగ అధిపతి రాఘవ స్వామి, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉమా సదాశివస్వామిని దర్శించుకున్న

## బడ్డుకొండ కుటుంబ సభ్యులు



**నెల్లిమర్ల, మార్చి 2, మేజర్ న్యూస్ :** రామతీర్థంలోని ఉమాసదాశివ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సభ్యులు సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అర్చకులు మల్లికార్జున శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఎదురుగా పేరుకు పోయిన చెత్త ముక్కు మూసుకుంటున్న ప్రజలు



**బొబ్బిలి, మార్చి 02: మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్ ఎదురుగా, పోలీస్ స్టేషన్ ప్రక్కన, ఒక ప్రక్క రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా, ఎమ్మార్వో ఆఫీస్ పక్కన, ఒకపక్క ఆర్ అండ్ బి ఆఫీస్ ప్రక్కన, కూతవేటి దూరంలో పురపాలక సంఘం ఆఫీసు దగ్గరలో గల ప్రధాన బలిజిపేట రోడ్డు రహదారి లో ఈ దృశ్యం చూసిన ప్రతి వ్యక్తి కూడా ముక్కులు మూసుకుని అసహ్యించుకుంటున్నారని నియోజకవర్గ బొబ్బిలి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మువ్వల శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చుట్టూ ప్రధాన ప్రభుత్వ ఆఫీసులు ఉన్నాయి ఎందుకు పట్టించుకోవడం లేదు మాలాంటి సామాజిక కార్యకర్త అడిగితే గాని దీనిపైన దృష్టి సారించరా అని సూటిగా ప్రశ్నిస్తా ఉన్నాను. స్థానిక ఎమ్మెల్యే అన్నా క్యాంటీన్ ఎదురుగా ఇలా జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు అని సూటిగా ప్రశ్నిస్తా ఉన్నాను, ఆ పూటకి కడుపు నింపుకోవడానికి నిరుపేదలు అక్కడికి వచ్చి న వారు కూడా ముక్కులు మూసుకుని ఒక ప్రక్క కూర్చొని తినడం చాలా దారుణంగా ఉంది, ఎవరో అడిగితే గాని మీరు చర్యలు తీసుకోరా కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ మొగుడు శ్రీనివాసరావు దీనిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇది డంపింగ్ యార్డ్ కాదు ప్రధాన రహదారి దీన్ని శుభ్రంగా ఉంచి ప్రజలకు సౌకర్యాలను కల్పించాలని చెప్పి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తా ఉందని మూల శ్రీనివాసరావు హెచ్చరిస్తున్నారు.

# రామలింగాపురం సైన్స్ వారోత్సవాలు



**చీపురుపల్లి మార్చి2 (మేజర్ న్యూస్) :** మండలంలోని రామలింగాపురం ప్రాథమిక పాఠశాలలో సైన్స్ వారోత్సవాలు సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా ఆసియా ఖండం లోనే సైన్స్ లో మొదటి నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్ కి నివాళులు అర్పిస్తూ విశ్రాంతి ఉపాధ్యాయులు ఇప్పిలి నీలకంఠం జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. ఇవే ఇవే వందనాలు శాస్త్రజ్ఞులకు అనే ప్రారంభ గేయాన్ని జనజాగృతి వ్యవస్థాపకులు వి.మోహన్ రావు, జి రమణ ఆలపించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లు తిలకించి విజేతలకి బహుమతులు అందజేశారు. గత 30 ఏళ్లుగా అక్షరాస్యత ఉద్యమంలోని, సైన్స్ ఉద్యమంలోను, ఉపధ్యాయ ఉద్యమంలోను, ఉపాధ్యాయ వృత్తి లోను, సహాయ స్వచ్ఛంద సేవసంస్థ సభ్యుడు సత్యశ్రీను కి పాఠశాల తరుపున సత్కారం చేశారు. కార్యక్రమంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయిని గొర్లె పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌పై సమీక్ష సమావేశం





**బొబ్బిలి, మార్చి 02 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు 2024- 25 చేసిన ఉపాధి హామీ పనులు సోషల్ ఆడిట్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పి.రవికుమార్, ఎస్ఆర్పి బండారు సూర్య నారాయణ, డిఆర్పీలు అందరూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమావేశం జరపడమైనది. సదరు సమావేశమునకు స్థానిక ఎంపీడీవో మండల ఇంజనీరింగ్ అధికారి ఏపిఓ ఈసీ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### – ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలరాంనాయుడు డిమాండ్ – నేటి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**రామభద్రపురం, మార్చి 2 (మేజర్ న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడక బలరాం నాయుడు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆర్థికపరమైన సమస్యలతోపాటు వివిధ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదని తెలిపారు. 2023 జూలై నాటికి 12వ పీఆర్సీ అమలుకావాల్సి ఉండగా 2 సంవత్సరాలైనా కనీస వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు గ్రాడ్యూటీ, సరందర్ లీవు, ఎన్కాస్మెంట్ బకాయిలు చెల్లించడం లేదని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇప్పటికే 4 డీఏలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి కనబరచడం లేదని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు నానాటికి పెరిగిపోతున్నాయని, వీటి నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలని కోరారు. 12వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర మృతి ఐఆర్ను ప్రకటించాలని కోరారు. ఆంగ్లమాధ్యంతోపాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని, పరీ క్షలను తెలుగులో రాసే అవకాశం కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలతోపాటు వేసవి సెలవుల్లో అంతరజిల్లా, అంతర మున్సిపాలిటీ బదిలీలు నిర్వహించాలని కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులను ఈ హెచ్‌ఎస్ పరిధిలోకి తేవాలని, అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ దర్నాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాగాన సత్యారావు, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బొప్పే రవికుమార్, ఏపీటీఎఫ్ నాయకులు సవ్వాడ వెంకటప్పలనాయుడు, స్టేట్ కౌన్సిలర్ డోకల రఘురాంనాయుడు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై పోలీసులు భారీ ర్యాలీ

**తెర్లాం, మార్చి 2 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారతపై స్థానిక పోలీసులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్సై సాగర్ బాబు ఆధ్వర్యంలో మండల



కేంద్రం నుంచి గ్రామంలోకి పలు రకాల మహిళా హక్కుల నినాదాలు పైన ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై సాగర్ బాబు మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి శక్తివంతమైన నారీమణులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. మహిళలు చైతన్యం వంతులు కావాలని తమ హక్కులు పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆడది అర్ధరాత్రి పూట ఒంటరిగా తి రిగిన రోజునే మనకు నిజమైన స్వాతంత్ర్యం మహిళలకు స్వేచ్ఛ వచ్చినట్టు అని అది నిరూపించుకోగల శక్తి సామర్థ్యాలు కలగాలని ఆయన మరోసారి మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాధ మాట్లాడుతూ మహిళా సాధికారికపై అనేక సూచనలు సలహాలు అందించారు. ఈ ర్యాలీలో ఏఎస్ఐ భాస్కరరావు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్.ఎం.రమేష్ ఉపాధ్యాయులు పోలీసులు మహిళలు పాల్గొన్నారు

# రెండు కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణం

## హర్షం వ్యక్తం చేస్తున్న భోజరాజపురం గ్రామస్తులు

## మంత్రి శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా రహదారి లేక అవస్థలు పడ్డ భోజరాజపురం గ్రామ ప్రజల కల నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో భోజరాజు పురం గ్రామంలో సోమవారం గ్రామస్తులు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో మా గ్రామస్తులం అంతా ఏకమై ఎన్నికల బహిష్కరించామని, ఎన్నికలు అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మా గ్రామాన్ని సందర్శించి, గ్రామానికి రహదారి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చి సంవత్సరం కాలంలోనే రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి డబ్బై ఏడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ మా గ్రామానికి రహదారి లేక అవస్థలు పడ్డామని, ఎంతోమంది నాయకులు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి వారిని చూసాము కానీ, మేము ఓట్ల వేయనప్పటికీ ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మా గ్రామానికి వచ్చి హామీ ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం తొందరలోనే రోడ్డు నిర్మాణ పూర్తి చేశారని కొనియాడారు. గ్రామస్తులమంతా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు రుణపడి ఉంటామని తెలిపారు.

## జ్యోతి భా పూలే విద్యార్థిని తయారు చేసిన యాంటీ స్లీప్ పైలట్ ప్రాజెక్ట్‌కి గుర్తింపు



**లక్కవరపు కోట మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవిపేట గ్రామంలోని మహాత్మా జ్యోతి భా పూలే బిసి బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సిహెచ్ ప్రశాంతి తయారు చేసిన యాంటీ స్లీప్ పైలట్ ప్రాజెక్ట్‌కి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గుర్తింపు లభించిందని ఇంస్పైర్ మానక్ 2025-25 లో సెలెక్ట్ అవడం వలన ఈ ప్రాజెక్ట్ నమూనా తయారీకి 10 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో తెలిపారు. ఈ యాంటీ స్లీప్ పైలట్ వాహనం నడిపే వారు పొరపాటున నిద్రలోకి జారు కుంటున్న సందర్భంలో అలారం ఇస్తూ వాహనం నడిపే వారిని అలెర్ట్ చేసి ప్రమాదాలు జరుగకుండా నిరోధిస్తుంది.

# జల జీవన్ మిషన్‌పై అవగాహన సమావేశం

## - ఇంటింటికీ శుద్ధ జలాల సరఫరా - సంరక్షణపై స్పష్టమైన దిశానిర్దేశం






**బాడంగి, మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఆకులకట్ట గ్రామ పంచా యతీలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ కార్యక్రమంపై సోమవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటి కొళాయిల ఏర్పాటు, వాటి సంరక్షణ, నీటి భద్రతా ప్రణాళిక (వాటర్ సెక్యూరిటీ ప్లాన్) అమలుపై గ్రామస్తులకు స్పష్టమైన మార్గనిర్దేశం ఆయన చేశారు.దీనిలో గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్ రావు, ఆకులకట్ట గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, ఫైవ్ ఉమెన్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. సమావేశంలో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నీటి నాణ్యత పరీక్షలను ఎలా నిర్వహించాలి, ఫలితాలను ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై వివరంగా తెలియజేశారు. ఇంటింటికీ ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలను సక్రమంగా వినియోగించుకోవడం, నీటి వృథాను నివారించడం, భూగర్భ జలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో జల జీవన్ మిషన్ కింద నిర్మించిన ఇంటి కొళాయిలు, భూగర్భ జల సంరక్షణ నిర్మాణాలు, ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద ఏర్పాటు చేసిన మినీ గోకులాలు, కంపోస్ట్ పిట్‌లను ఎంపీడీవో పరిశీలించారు. నిర్మాణాల నాణ్యత, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, ఏఈ శేఖర్ రావు మాట్లాడుతూ గ్రామంలోని సహజ వనరులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సమగ్ర సహకారం అవసరమని స్పష్టం చేశారు.

# సామాజిక తనిఖీకి సమగ్ర సన్నాహాలు.. పారదర్శకతతో పనులు నిర్వహించాలి



**బాడంగి, మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో 19వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం సోమవారం ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎమ్‌జీఎన్ఆర్ ఈజీఎస్ మరియు పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, సోషల్ ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీరాజ్ మరియు ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్ పరిధిలో చేపట్టిన 1,184 పనులకు సుమారు రూ.19.20 కోట్ల వ్యయంతో సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది తమ వద్ద ఉన్న రికార్డులు, ఫైళ్లు, పనుల వివరాలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. పనులు పూర్తిస్థాయిలో పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి సామాజిక తనిఖీ విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీఓలు కె.సాయిరామ్, ఎన్.విజయలక్ష్మి, ఈసీ బుజ్జి, జేఈ హరినారాయణ, ఎస్ఆర్‌పీ ఎం. గోవిందతో పాటు టీఏఎస్, ఎఫ్ఏఎస్, ఈఏఎస్, డీఆర్‌పీఎస్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు వసూల్ సకాలంలో పూర్తి చేయాలి: ఎంపిడిఓ



**చీపురుపల్లి మార్చి 2 మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని పంచా యతీల పరిధిలో ఇంటి పన్నులు, పన్నేతర వసూళ్లు సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఓ ఇప్పలవలస సురేష్ ఆదేశించారు. స్థానిక విలేకరులకి ఆయన సోమవారం మాట్లాడారు. మండలంలో ఇప్పటికే 60 శాతం వరకు పన్నులు వసూలు చేయడం జరిగింతదని, చీపురుపల్లి మేజర్ పంచాయతీలో 52 శాతం మేర వసూళ్లు చేయగా వందశాతం వసూలు లక్ష్యంగా సిబ్బందికి సూచించినట్లు చెప్పారు. ఇప్పటికే తొమ్మిది బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పక్క పంచాయతీల సిబ్బంది సహకారంతో మేజర్ పంచాయతీలో శత శాతం పనత్నులు పదవ తేదీలోగా వసూలు చేసేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రజలు కూడా సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. పట్టణంలో కంపెనీలు, కొన్ని ప్రైవేటు స్కూలు యజమానులు ఇంకా పన్నులు చెల్లించాల్సి ఉందన్నారు.

## మాజీ ఎంపీపీ బొంతు కుటుంబాన్ని పరామర్శించిన బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్



**బాడంగి, మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ నాయుడు మాతృమూర్తి ఇటీవల పరమ పదించారు. ఈ సందర్భంగా సోమ వారం ఆయన కుటుంబాన్ని పరామ ర్శించి సంతాపం వ్యక్తం చేశారు బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు.మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, బొంతు త్రినాథ నాయుడు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ఎంపీపీ యజ్జల లక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, మండల వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ ప్రతినిధి బొమ్మినాయుని జగన్నాథంనాయుడు, తెలుగుదేశం పార్టీ విజయ నగరం జిల్లా ట్రెజరర్ అడ్డా గోవిందరాజు, పీఏసీఎస్ చైర్మన్ లచ్చుపతుల సత్యం తదితర కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ అండగా ఉంటుంది

**- బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు**



**బాడంగి, మార్చి 02, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లంపేట గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిప్పాన సత్యనారాయణ అనారోగ్య సమస్యలతో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిన వెంటనే బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్, మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మునాయుడు సోమవారం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.పార్టీ అభివృద్ధికి సత్యనారాయణ చేసిన సేవలను గుర్తుచేసిన తెంటు లక్ష్మునాయుడు , ఇలాంటి సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్‌తో పాటు, టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు బి జగన్నాథం నాయుడు శ్రీరాములు మరిపి రమేష్, ఎల్ సత్యం కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ నిధులతో కొట్యాడలో బోర్ వెల్ పనులు ప్రారంభం పాల్గొన్న ఎంపీపీ గేదెల



**లక్కవరపు కోట, మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొట్యాడ గ్రామంలో సోమవారం 20 వేల మండల ప్రజా పరిషత్ నిధులతో బోర్ వెల్ వేయుటకు బోరింగ్ మెషిన్ రాగ ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు బోర్ వెల్ డిగింగ్ మెషిన్ పవర్ స్విచ్ ఆన్ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొట్యాడ సర్పంచ్ కొట్యాడ దేవి మహేష్ దంపతులు. ఎక్స్ సర్పంచ్ జగన్నాథం, కొట్యాడ దేముడు, కర్రెడ్ల దేముడు ఎక్స్ స్కూల్ చైర్మన్ చిన్నారావ్, శ్రీనివాసరావు,కొట్యాడ సోములమ్మ, సూర్యనారాయణ, వార్డు మెంబర్ ఎం.రమణ, వి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస మోడల్ పాఠశాలలో సైన్స్ డే



**కొత్తవలస మార్చి 1 (మేజర్ న్యూస్) :** మండలంలోని అర్ధాన్నపాలెం సమీపంలో గల మోడల్ పాఠశాలలో సైన్స్ డే ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లల సైన్స్ కు సంబంధించిన వివిధ రకాల మోడలు ప్రాజెక్టులు తయారు చేశారు ఈ ప్రాజెక్టులో ప్రదర్శనానికి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా చున్నారు ప్రాజెక్ట్ గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ జీవితంలోకి భాగం అన్నారు భారతరత్న అవార్డు గ్రహీత సివి రామన్ గురించి వివరించారు. ఎలా సైన్స్ డే జరపడం వలన చిన్నారులకు ఆసక్తి సృజనాత్మకత ఆలోచన శక్తి మెరుగు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారులు పంచాయతీ కార్యవర్గ సభ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం కూడిన వేషధారణ పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి సిహెచ్.శ్రీనివాసరావు బి.రత్నకుమార్. టి.ఆర్.పారిజాతం జి.శ్రీలిఖిత. పి.ఏవిఎస్ గణేష్. ఎస్.కె ప్రవీణ్ బేగం. శివ ప్రసాద్. అనురాధ మిగతా పాఠశాల సిబ్బంది విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'కోట్ల' లో పెరుగుతున్న భక్తి భావం

### ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత విస్తరిస్తున్న ఆర్థిక సాయం

### ఎల్లమ్మ ఉత్సవాలకు రూ.11,1116లు వితరణ



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** దార్శనికత, ఆధ్యాత్మిక భావం కలిగిన సేవాభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన కోట్ల రఘు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక సహకారాన్ని నిరంతరం అందిస్తూనే ఉన్నారు. ఇప్పటికే పలు దేవాలయాల నిర్మాణాలతో పాటు జాతర్ల ఉత్సవాలకు, అన్న సమారాధన వంటి కార్యక్రమాలకు తన సొంత సొమ్మును ఆర్థిక సాయంగా అందిస్తూ వస్తున్న కోట్ల రఘు తాజాగా పూసపాటిరేగ ఎల్ల మాంబ ఉత్సవాలగాను ఆర్థిక సహకారాన్ని అందించాలంటూ ఆ గ్రామానికి చెందిన కమిటీ నిర్వాహకులు కోట్ల రఘును ఆశ్రయించారు. దీనితో కొవ్వాడకు చెందిన సర్పంచ్, జనసేన నాయకుడైన కోట్ల రఘు అడిగిందే తడువుగా తన వంతు ఆర్థిక సాయం గా రూ.11,116 లు చెక్కు రూపంలో ఉత్సవ నిర్వాహకులకు హార్దిక సాయాన్ని రఘు స్వగృహంలో సోమవారం అందజేశారు. ఇప్పటికే నెల్లిమర్ల నియోజకవర్గం వ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు లక్షలాది రూపాయలను అందజేసి భక్తుల మదిలో ముద్ర వేసుకున్న రఘు మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భగవంతుడు మరింత ఆర్థిక శక్తి సామర్థ్యాలతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే విధంగా ఈ ప్రాంత ప్రజలకు రఘు ఉపయోగపడాలన్న ఆకాంక్షను ఉత్సవ నిర్వాహకులు ఆకాంక్షించారు.

# పంచింది రెండు పెన్షన్లు .... ప్రజాధనం మూడు కోట్ల వృధా




**చీపురుపల్లి మార్చి 2 మేజర్ న్యూస్ :** పంచింది రెండు పెన్షన్లు అవి కూడా పాతవి దానికోసం రూ.మూడు కోట్లు ప్రజాధనం వృధా ఇది చంద్రబాబు పాలన అంటూ వైసీపీ నాయకులు విమర్శించారు. గత నెల 28న చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పరిధిలోని పైలపేట గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనపై వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల వరహాలనాయుడు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారం రోజులుగా అధికారులను ముప్పు తిప్పలు పెడుతూ హంగామా ఏర్పాట్లతో హడావుడి చేసి పైలపేటలో రెండు పాత పెన్షన్ లు పంపిణీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం దురదృష్టకరమన్నారు. జిల్లాకి ముఖ్యమంత్రి వస్తున్నారంటే జిల్లాతో పాటు నియోజకవర్గానికి మండలానికి అభివృద్ధికి హామీలు ఇస్తారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశ కలిగించిందన్నారు. ప్రతిపక్షాన్ని విమర్శిస్తూ ప్రజలతో చప్పట్లు కొట్టించుకుని కనీసం సామాన్యుల వినతలు కూడా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి పర్యటన జరగడం హాస్యస్పదమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయం నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు స్థానిక శాసనసభ్యులు మంత్రి బొత్స సత్యనారాయణ జరిపిన అభివృద్ధి చీపురుపల్లి ప్రజలు ఇప్పుడు కూడా మరిచిపోవడం లేదన్నారు. కూటమి పాలకులు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలను కూడా కనీసం నెరవేర్చని ముఖ్యమంత్రి ఎందుకు పర్యటించారని ప్రశ్నించారు. ఆర్ ఈ సీ ఎస్ పునరుద్ధరిస్తామని, చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో మూతపడిన పరిశ్రమలు తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామంటూ చెప్పి జనాన్ని మోసం చేసిన సదరు స్థానిక శాసనసభ్యులతో పాటు స్థానిక ఎంపీ కూడా నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సమావేశంలో ఎంపీటీసీలు గెరిడి రామదాసు, కొసిరెడ్డి రమణ, పైడిరాజు, దాలినాయుడు పాల్గొన్నారు.

## రామమందిర నిర్మాణానికి నరేష్ కుమార్ 1,05,000 విరాళం



**మెరక ముడిదాం మార్చి 1 (మేజర్ న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత జిల్లా బూత్ కన్వీనర్ మరియు లా అధ్యక్షులు బూర్లె. నరేష్ కుమార్ బారీ విరాళమును అందించారు. సిరియాలపేట గ్రామంలో రామ మందిరం నిర్మాణం కోసం విరాళం గా తన వంతు సాయంగా 1,05,000 రూపాయలు తో పాటు 2 బియ్యం బస్తాలును విరాళంగా గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ నెల 6,7, 8 తేదీలో రామాలయం ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా నరేష్ కుమార్ దంపతులు ఈ విరాళాన్ని అందించారు. నరేష్ కుమార్ దానగుణం నకు సిరియాలపేట గ్రామ ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేయటం జరిగింది.

## ఓపి జిందాల్ భారతి స్కూల్లో అలరించిన మాస్టర్ చెఫ్ఫ్ పోటీలు





**కొత్తవలస/ఎల్.కోట (మేజర్ న్యూస్) :** కొత్తవలస మండలం అప్పన్న పాలెం గ్రామ పరిధిలోగల ఓపి జిందాల్ భారతి విద్యా మందిర్‌లో శనివారం నిర్వహించిన మాస్టర్ చెప్పు పోటీలు అలరించాయి ఈ సందర్భంగా ఒక్కటి నుంచి 5వ తరగతి లోపు విద్యార్థినిలు చెప్ వేస దారణలో లో పాఠశాలకు రావడంతో పాటు పోటీలో సూచించిన విధంగా వివిధ వంటకాలను తీసుకువచ్చి ఉపాధ్యాయుల ముందు ప్రదర్శించారు వీటిని పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాధం ఆధ్వర్యంలో సెక్రటరీ దినేష్ మేనేజర్ గోపాల కృష్ణ లు వంట కాలను రుచి చూసి ఉత్తమ వంటకాలను అలాగే విద్యార్థినిల వేసాధారణను పరిగణలోకి తీసుకొని విజేత లని ఎంపిక చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి నుంచే విద్యార్థినిలకు వంట కాలు ఏ విదంగా తయారు చేయవచ్చు ఆయా వంట కాల తయారీకి వాడే వస్తువులు తయారీ విధానం పై అవగాహన కల్పించడం కోసం ఈ మాస్టర్ చెఫ్ పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానము చేశారు.

# గుర్ల మండల జనసేన కార్యకర్తల స్ఫూర్తి జిల్లాలో ఆదర్శం కావాలి "ఎమ్మెల్యే లోకం మాధవి"







**గుర్ల,మార్చి2 (మేజర్ న్యూస్) :** గొర్ల మండల జనసేన పార్టీ కార్యకర్తల స్ఫూర్తిని జిల్లాలో ఆదర్శంగా తీసుకోవాలని నెల్లిమర్ల నియోజవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. ఆదివారం రాత్రి గుర్ల మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యా లయాన్ని ఆమెతోపాటు మాజీ మంత్రి పడాలి అరుణ ప్రారంభించారు అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ గుర్ల మండలంలో జనసేన పార్టీ కార్యకర్తల స్ఫూర్తిని చూసి జిల్లాలో ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ కార్యకర్తలను అభినందించారు.ఒకపక్క ఉద్యోగాలు చేస్తూ సారిక రామారావు రెడ్డి రమణ జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆదర్శాలు, సిద్ధాంతాలతో కూడిన పార్టీ, ప్రజల గుండెల్లో పుట్టుకొచ్చిన పార్టీనీ పార్టీ కార్యకర్తలను ఎవరు లొంగదీసుకోలేరని తెలిపారు.

అధికారం లేనప్పుడు ప్రజల కోసం పోరాటం చేస్తూ కౌలు రైతులను సొంత నిధులతో ఆదుకున్న ఘనత పవన్ కళ్యాణ్ ఆదర్శానికి నిదర్శనం అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన పోరాడే తత్వం ఆయనదని అలాంటి నేత ఈ రాష్ట్రానికి అవసరమన్నారు. పవన్ కళ్యాణ్ కు మన రాష్ట్రంలో కాకుండా ఇతర రాష్ట్రాలు కూడా అభిమానులు ఎంతోమంది ఉన్నారని.గెలిచిన తర్వాత గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి తీసుకొని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా గత 20 నెలలుగాకృషి చేస్తున్నారని అన్నారు.

ఇందులో భాగంగా జల జీవన్ మీ ఎషన్ నాటి పాలికలు నీరు గార్చారని ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 23 వేల కోట్లతో ఆ పథకాన్నీ పునరుదిస్తూ గ్రామాలలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడానికి కృషి జరుగుతుంద న్నారు. ఇదే గ్రామంలో గతంలో డయేరియా బారిన పడిన కొంతమంది మృతి చెందిన సంగతి తెలిసిందే వారి కుటుంబాలను కూడా ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఈ రాష్ట్రంలో మార్పు రాజకీయాల కోసం జనసేన పార్టీ కట్టుబడి ఉందని గుర్తు చేశారు. జనసేన సిద్ధాం తాలు నచ్చి. వైసిపి నేతల కొంతమంది రానున్న రోజుల్లో పార్టీ వైపు రావ డానికి ఎదురుచూస్తున్నారని చెప్పారు. నా ఆఖరి ఊపిరి ఉన్నంతవరకు జనసేన పార్టీలో ఉంటానని చెబుతూ జనసేన పార్టీ సభ్యత్వాన్ని 10వేల దాటించే విధంగా కృషి చేయాలి అన్నారు.

మాజీ మత్రి పడాల అరుణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఏ సిద్ధాంతాలతో పార్టీ పెట్టారు జనసైనికులు అంతా అదే స్ఫూర్తితో బలోపేతం కావాలని గ్రామస్థాయిలో కూడా మరింత బలోపేతం కావలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. కార్యక్రమంలో లోకం ప్రసాద్ నియోజవర్గం ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాస్, అవనాపు విక్రమ్జు, జమ్ము శ్రీను, తుమ్మి లక్ష్మి రాజ్, కృష్ణవేణి, యడ్ల సంతోష్, విశాఖపట్నం దానియమ్మ, అట్టాడ కనకమ నాయుడు, తదితర నియోజకవర్గ మండల ఇన్చార్జులు జిల్లా పెద్దలు,గుర్ల మండల కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత అవగాహన కార్యక్రమం

**- కొమరాడ ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణకుమారి - సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ జి శాంతి కుమారి,సూపర్వైజర్ రౌతు లక్ష్మి**




**గరుగుబిల్లి, మార్చి 2, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు వ్యక్తిగత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి అన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంకల్ప 20 రోజుల ప్రత్యేక కార్య క్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఉల్లిభద్ర , తోటపల్లి, నాగూరు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సులను నిర్వహిం చారు.ఈసందర్భంగా కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు మరియు నివారణ ఫోక్సో యాక్ట్పై అవగాహన, టీనేజ్ గర్భాలు వలన కలిగే నష్టాలు, పోలీసు సేవలు, మహిళలపై జరిగే వేధింపులు, వన్ స్టాప్ సెంటర్ సేవలు, మిషన్ వాత్సల్య సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

చైల్డ్ మ్యారేజెస్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్, మహిళల హెల్ప్ నెంబర్ 181 గురించి వివరించారు.పార్వతి పురం మన్యం జిల్లా వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జి శాంతి కుమారి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా వైద్య, న్యాయ, రక్షణ,కౌన్సిలింగ్ ,ఆశ్రయం మరియు వరకట్న వేధింపులు, గృహహింస, మహిళలు బాలికలపై అత్యాచారాలు,పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు,పిల్లలు మహిళలు అక్రమ రవాణా ,బాలి కలకు పర్సనల్ హైజనిక్ కోసం సైబర్ నేరాలు, రక్తహీనత నివారణ అలాగే వ్యక్తిగత ముస్తాబు తదితర అంశాల గురించి తెలియజేశారు. అదే విధంగా బాల్యవివాహాలు మరియు బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడం కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి రావి వలస ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మి, వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

### పాఠశాల పురోభివృద్ధికి సహకారం అందించిన

# దాతలకు కృతజ్ఞతపూర్వకంగా చిరుసత్కారం

**సీతానగరం మార్చి 2 (మేజర్ న్యూస్) :** సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పాఠశాల పురోభివృద్ధికి సహకారం అందించిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్న లక్ష్మి తోపాటు మిగతా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోకృతజ్ఞతపూర్వకంగా చిరుసత్కారం పాఠశాల తరఫున నిర్వహించడం జరిగింది. గత ఏడేళ్ళుగా పాఠశాల విద్యార్థులు తరగతులలో నేలమీద కూర్చొని విద్యాభ్యాసం కొనసాగించడం జరుగుతోంది. మరియు గత ఏడాది బెంచీలు లేవనే కారణంతో పాతికేళ్ళుగా కొనసాగుతున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సెంటర్ ను నిలుపుదల చేయడం జరిగింది. ఈ విషయాన్ని గుర్తించిన పలువురు గ్రామపెద్దలు స్పందించి పాఠశాలలో నిరుపయోగంగా పడిఉన్న బెంచీలను రిపేరు చేయించడానికి పూనుకుని తమ దాతృత్వాన్ని చాటారు.



గ్రామ సర్పంచ్ జొన్నాడ థెరీజమ్మ 2 వేలు, ఉపసర్పంచ్ కనకల అరవింద్ 10 వేలు, దామినేని భానుప్రసాద్ 12వేలు, గేదెల నాగరాజు మాస్టారు 10 వేలు, ఆర్యవైశ్య సంఘం 10వేలు, సాలా హరిగోపాలరావు 5వేలు, వక్కలగడ్డ సురేష్ 5వేలు, ఇజ్జాడ రాంబాబు 5 వేలు, పాఠశాల టీచింగ్ స్టాఫ్ 28వేలు,తంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లా ప్రసన్న లక్ష్మి 5 వేల రూపాయలు చొప్పున విరాళాలు ఇవ్వడం జరిగింది. దాతలు విరాళాలతో విద్యార్థులు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో యథావిధిగా పదవతరగతి సెంటర్ కూడా పునః కొనసాగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులు మరియు పాఠశాల హెచ్.ఎం. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ బెంచీలు ఏర్పాటులో ప్రధాన భూమిక వహించిన పాఠశాల సెక్రటరీ దేవతల రామారావు మాస్టారికి, గేదెల నాగరాజు మాస్టారికి దాతలందరికీ పాఠశాల ప్ధానోపాధ్యాయులు ఇల్లా. ప్రసన్న లక్ష్మి, బేత మాధవి, గంట సోమశేఖర్ రావు, పట్నాల రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**- తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా**



**లక్క వరపు కోట, మార్చి 2 (మేజర్ న్యూస్) :** మండలంని గంగుబూడి గ్రామం కి చెందిన ఇల్లు లేని అర్హులు అయిన పేదలకు ఇల్ల పట్టాలు ఇవ్వాలి అని కోరుతూ సి పి ఏం నాయకులు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గంగుబూడి గ్రామస్థులు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు.సిపిఎం.పార్టీనాయకులు మద్దిల .రమణ.మాట్లాడుతూ ఉత్తరా పల్లి గంగుభూడి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 20-13/20-14/20-15.లో అప్పటి ప్రభుత్వం బిసి కాలనీ కింద కొంతభూమినికేటాయించింది అని అందులో 50 కుటుంబాల వారికి అప్పటి ప్రభుత్వంనివాశస్థలపట్టాలు మంజూరు చేసింది అని అదే సర్వేనెంబర్ భూమిలో మరి కొంత మంది అర్హులైన 75కుటుంబాల వారు నేటికీ సుమారు 40 నుంచి 50. ఏల్లగా పిల్లపాపలతోపూరిపాకలు కట్టుకొని. కూలి పనులు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నా రు అని వీళ్లంతా ఎస్సి. మరియు గీత కార్మికులు. యాదవులు కా ర్పెంటర్ పనులు చేస్తూ జీవించే నిరుపేదలని వీరికి నివాస స్థలాల్లోపట్టాల మంజూరు చేయకుండా నాటి పాలకులు నేటి పాలకులు పక్కనపెట్టారు అని వీరినిఖాళీచేయించడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు దురుద్దేశం తోమాయ మాటలు చెప్పి ఆభూమి నుంచి తరిమేయాలని కుట్రలోభాగంగామీరంతా ప్రస్తుతం నివాసం ఉంటున్న మీ పురి పాకీళ్లులు తొలగించండి చెప్పి పాకలు తొలగించి మీ అందరికీ కోలతల వేసి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం పట్టాలిస్తాం అని మాయమాటలు చెప్పి పది నెలలు గడుస్తున్ననేటికీ పట్టాలు ఇవ్వలేదు అని ఇప్పుడు ఆ పేదలు తమ పిల్ల పాపలతో తలదాచుకోవడానికి ఉన్న కాస్త నీడనీ తొలగించడం వలన ప్రస్తుతం తలదాచుకోవడానికి ఇల్లు లేక అద్దిల్లల్లో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వేరే వారి పశువుల పాకలో తలదాచుకుంటున్నారు అని ఇటువంటి నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిందిని పల్లెల్లో మూడుసెంట్లు పట్టణాల్లోఒకటిన్నరసెంట్లు ఇస్తామని జి ఒ కూడా జారీ చేసింది అని ఆ రకంగా చూసుకున్న వీళ్లంతా అర్హులు అవుతారు కనుక ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు వారి సమస్యపై పరిశీలన చేసి వారికి న్యాయం చేయాల తహసీల్దార్ కి విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో పాల రైతులసంఘంజిల్లాకార్యదర్శి గొంపా.కృష్ణమూర్తి. సిఐటియు నాయకులు తర్నీ వెంకటరావు బాధితులు. ఎన్టీఆర్ కృష్ణ. దంతి. సింహాచలం. ఉపేంద్ర. శంకర్. గౌరీ లక్ష్మి. ఈశ్వరమ్మ. వరలక్ష్మి. అరుణ వెంకటలక్ష్మి. మేస్త్రి. పైడి రాజు. తదితరులు పాల్గొన్నారు

# నువ్వు పంట సాగుతో అధిక ఆదాయం

**సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు వెల్లడి**
**మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న**
**కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.స్రవంతి**




**గరుగుబిల్లి, మార్చి 2, మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ అధి కారుల సూచనలు సలహాలు మేరకు రైతులు నువ్వుల పంటను పండిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని సంతోషపురం గ్రామ పంచా యతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో సోమవారం ప్రస్తుత రబీ సీజన్లో నువ్వు పంట సాగులో మెలకువలపై మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు.ఈసందర్భంగా ప్రస్తుతం నువ్వులు పంట పండిస్తున్న రైతుల కు తగు సూచనలు సలహాలను అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) మాట్లాడుతూ నువ్వు పంట సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త డాక్టర్ ఎస్ స్రవంతి మాట్లాడు తూ నూనె గింజల ఉత్పత్తి పెరగడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు సాగు పద్ధతులను పాటిస్తూ సమయానికి పంటను వేయడం, ఎరువుల వినియోగం, సస్యరక్షణ చర్యలు,పంట సంరక్షణ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా రైతులు ఎరువులు వేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి వరి తదితర పంటలు పండిస్తున్న రైతులు పురుగు మందులను డ్రోన్ ద్వారా పిచికారి చేసేందుకు అవస రమైన డ్రోన్ లను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోషపురం ఎంపిటిసి ప్రతినిధి వేముల శ్రీనివాసరావు, దత్తి పరిశి నాయుడు, నగిరెడ్డి వెంకట నాయుడు, రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ గోవిందు జోత్స్న, రైతులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.!



**వెంరకకముడిదాం, మార్చి2 (మేజర్ న్యూస్) :** మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో భాగంగా బుదరాయివలస ఎస్ఐ జె.లోకేష్ కుమార్ బాలికలతో మాట్లా డుతూ విద్యార్థులు మహిళా చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమస్య ఎదురుగా ఉంటే ఎలా పరిష్కరించుకోవాలో విద్యార్థి దశ లోనే తెలుసుకోవాలన్నారు మహిళల రక్షణకై ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో పోటీగా నిలుస్తున్నారని మహిళా శక్తిగా ఎదగాలన్నారు. అనంతరం బాలికలకు మహిళా చట్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులును ఎస్సై లోకేష్ కుమార్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సత్య సాయి టాలెంట్ పరీక్ష

**పాలకొండ, మేజర్ న్యూస్ :** సరదా చదువులు ఆధ్వర్యంలో వీరఘట్టం, పాలకొండ, గరుగుబిల్లి, జిఎం వలస, రేగిడి ఆముదాలవలస మరియు బూర్జ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సత్య సాయి టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుండి ఐదో తరగతికి ఒకరు, ఎనిమిదో తరగతికి ఇద్దరు విద్యార్థులను ఎన్రోల్ చేసుకోవాలి. ఎంపికైన విద్యార్థులకు మార్చి 8వ తేదీ ఉదయం 9 గంటలకు పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష జరుగుతుంది. ప్రతి తరగతిలో ప్రతిభ చూపిన మొదటి పది మందికి మౌఖిక పరీక్ష నిర్వహించి నగదు ప్రోత్సాహకాలు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేస్తారు. ఆసక్తి గల పాఠశాలలు విద్యార్థి పేరు, పాఠశాల, మండలం మరియు హెచ్ఎం వివరాలను 9491568345 నంబరుకు వాట్సాప్ చేయాలని కన్వీనర్ ఎన్వి రమణ, కో కన్వీనర్ మరడాన సంపత్ కుమార్ కోరారు.

## కూటమి ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమం



**-త్వరలోనే అర్హులకు పింఛన్లు**
**-కొత్త పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, మార్చి 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో సమయానికి అర్హులకు పింఛన్లు అందించడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేస్తున్న పింఛన్లు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని తెలిపారు. ఇప్పటికే పింఛన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వం త్వరలో రాష్ట్రంలో అర్హులైన పింఛన్ దరఖాస్తుదారులందరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ గా మారి సంక్షేమం, అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులు సాధిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుంటే కొంతమంది అవగాహన లేని సైకో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు గ్రహించి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రవి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎస్. మురళీధర్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారిత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి



**- సిఐ నారీమణి..- మహిళా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం..- విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహణ.**

**శ్రీకాకుళం, మార్చి 02 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 08)న పురస్కరించుకుని శ్రీకాకుళం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మార్చి 8 తేదీ అంతర్జాతీయ మహిళ దినోత్సవం వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు సోమవారం మహిళా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.మహిళా



పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నారిమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో సుమారు 100 మంది విద్యార్థినులు పాల్గొని మహిళా సాధికారత, మహిళల హక్కులు, సమాజంలో మహిళల పాత్ర వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నారిమణి మాట్లాడుతూ, మహిళలు విద్య, ప్రతి విషయం పై కూలంకుషమైన అవగాహన ద్వారా సమాజంలో ముందుకు రావాలని, మహిళా దినోత్సవం లక్ష్యం మహిళలలో సాధికారిత,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్-ఇన్స్పెక్టర్లు చంద్రకళ, లావణ్య, ఎఎస్ఐ,.లు అరుణ కుమారి,రేణుక రాణి, సీడీపీవో నాగమణి, సోషల్ కౌన్సిలర్ ప్రియదర్శిని, శ్రీకాకుళం శక్తి టీం వన్ సభ్యులు, స్వచంద సేవ ప్రతినిధులు,మహిళా పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుకు అండగా ఎమ్మెల్యే గొండు శంకర్



**- జ్యుడీషియల్ ఆఫీసర్ లక్ష్యంతో సాయికిరణ్‌కు లా పుస్తకాల అందజేత- విలువైన పుస్తకాల సహాయం**

**శ్రీకాకుళం మార్చి 2 మేజర్ న్యూస్ :**చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన ప్రతిభావంతుడు సాయికిరణ్‌కు రూ.25 వేల విలువైన లా పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు.సాయికిరణ్ ఇటీవల



ఎల్.ఎల్.బి పూర్తి చేసి, ప్రస్తుతం జ్యుడీషియల్ ఆఫీసర్‌గా అవతరించేందుకు కృషి చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన ఆయనకు అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేయడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్, వెంటనే స్పందించి స్వయంగా లా పుస్తకాలను అందజేసి ప్రోత్సహించారు.సాయికిరణ్ చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ, 2021లో ఏపీ లా సెట్ లో 290ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. తన కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే సంకల్పంతో ప్రస్తుతం జ్యుడీషియల్ ఆఫీసర్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదని, అలాంటి వారికి తనవంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. సాయికిరణ్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.సాయికిరణ్ ఎమ్మెల్యే గొండు శంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని, మరింత కష్టపడి చదివి జ్యుడీషియల్ ఆఫీసర్‌గా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కారిక్రమం లో టౌన్ పార్టీ అధ్యక్షులు పాండ్రంకి శంకర్, అరసవల్లి పి ఎ సి యస్ చైర్మన్ సింతు సుధాకర్, కొమనపల్లి రామరాజు, ఫిలోమన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించిన..మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి.- మహిళ శక్తి..మహిలే స్ఫూర్తి.. డా.సూర శ్రీనివాసరావు.**

**శ్రీకాకుళం మార్చి 2 మేజర్ న్యూస్** : శ్రీకాకుళం నగరంలో జాబిలి రెస్టారెంట్ (ఎస్ఎస్ క్రిస్టల్ ప్యాలెస్) వద్ద నేడు అనగా (02/03/2026) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించిన మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళ ఆమె ఉన్నచోటే ఆశయం ఉంటుందని.. ఆమె ధైర్యమే కుటుంబానికి బలమని.. మహిళ ఎదిగితే సమాజానికి ఎదుగుదలని..అదే మహిళ జీవితానికి పరమార్థమని అంతేకాకుండా మహిళ సహనం..సాహసం..సాధనం.. అని ఈ సందర్భంగా ఆమె మహిళల పట్ల భావోద్వేగంతో మాట్లాడారు..తమ్ముడు డా సూర శ్రీనివాసరావు సమాజహితమకే కాకుండా మహిళా సంక్షేమం కొరకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ ఆదర్శమూర్తి అని అటువంటి మహిళలకు చక్కటి గౌరవాన్ని ఇస్తూ..8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ మహిళలకు చక్కటి గౌరవాన్ని ఇస్తున్నందుకు తమ్ముడు సూర శ్రీనివాసరావుకి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సంఘ సేవకులు సేవా తత్పరులు డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళలను ఓ యంత్రంలా కాకుండా..మనకు జన్మనిచ్చిన భూదేవతో సమానంగా.. పూజించుకోవాలని అటువంటి చక్కటి అవకాశం ఈ 8వ తేదీన నాకు దక్కిందని నేను ఎప్పటినుంచో మహిళ శక్తి గురించి సామాజిక సేవలు అందించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వారికి ఈ కార్యక్రమం ద్వారా చక్కటి గౌరవాన్ని అందించేందుకే ఈ చిన్న ప్రయత్నమని డాక్టర్ సూర శ్రీనివాసరావు వేదిక పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కొవ్వాడి సుశీల, పద్మ, హైమ, రాధా, రోజా, ఈశ్వరమ్మ, జేసీఐ ఉషారాణి, కుసుమ, జ్యోతిర్మయి, హారీషా, రమాసత్యవతి, ప్రియాంక, వెంకట్ లక్ష్మి,జయ్యమ్మ, రమా, శ్రీదేవి, న్యూ బ్లడ్ బ్యాంక్ మణికంఠ, సాయిబాబా, సాయి సంతోష్ తో పాటు పలు మహిళా సంఘ నాయకులు మరియు ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 నిర్లక్ష్య సేవలు పై గ్రీవెన్స్ లో ఫిర్యాద



**సారవకోట మార్చి 2 మేజర్ న్యూస్:** అత్యవసర పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన 108 వాహనం... సకాలంలో రాకపోవడం వలన నా భర్తకు వైద్యం సకాలంలో అందలేదని.. 108 వాహనం సేవల్లో నిర్లక్ష్యం కారణంగా నా కుటుంబం నష్టపోయిందని.. నిర్వాహకులు నా కుటుంబానికి తగు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన చెట్టు జయలలిత సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేశారు. కేవలం 108 వాహనం సేవల్లో నిర్లక్ష్యం కారణంగానే నా భర్త ఉమామహేశ్వరరావు ఈరోజు వరకూ ఆరోగ్యం కుదుట పడలేదని.. దీని కారణంగానే నా బావ చెట్టు సూర్యనారాయణ మరణానికి కుట్ర జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నా కుటుంబానికి జరిగిన నష్టానికి 108 యాజమాన్యం బాధ్యత వహించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకం రైతుకు భరోసా



**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్ :** "మీ భూమి – మీ హక్కు" ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను నరసన్నపేట మండలం, కొత్తపోలవలస గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కళ్ళల్లో వెలిగి నింపేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోను చూసిన రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని ,భూమి సరిహద్దు రాళ్లపై కూడా అప్పటి ముఖ్యమంత్రి ఫోటో ముద్రించుకోవడంతో రైతులు తమ భూమి ఏమైపోతుంది అని ఆవేదన చెందారని, మన భూమిపై పులివెందుల పంచాయతీ ఉండేదని, కూటమి ప్రభుత్వం రైతులకు మంచి చేసేందుకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నమని అన్నారు. లిటికేషన్ భూములు క్రమబద్ధీకరణ ,భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపిందని కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకొని రైతులకు మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగడం కూటమి ప్రభుత్వ విధానాలకు నిదర్శనమని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు రాష్ట్ర,పొందర,కూరాకుల కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నర్సింహులు , నరసన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ ఇసా అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , సర్పంచ్లు పట్ట ప్రభాకర్ ,నాగేన సూరన్నాయుడు, జిల్లా కార్యదర్శి పూతి రమణ , క్లస్టర్ ఇంచార్జ్ రావాడ కృష్ణారావు, యూనిట్ ఇన్చార్జ్ కేవీఎల్ ప్రసాద్ ,కొంక్యాన బాబ్జి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురవరపు వెంకటరమణ ,లుకలాపు నాగభూషణం , కొల్ల ఈశ్వరరావు గుజ్జల దివాకర్ ,మాజీ సర్పంచ్లు ,జల్లు తిరుమలరావు ,దుల్ల ఆనంద్ రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**కొత్తూరు మార్చి02(మేజర్ న్యూస్ ) :** కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయితీ నేతాజీ నగర్ కాలనీ లో మూడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు సోమవారం ప్రారంభించారు. గత కొంత కాలం నుండి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి సిసి రోడ్డుకు శ్రీకారం చుట్టారు. కాలనీ వాసుల ఇబ్బందులు గుర్తించి సిసి రోడ్లు లేని వీధులు గుర్తించి పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ వార్డు మెంబర్లు టోంపల రామకృష్ణ , కోదూరు వాసు చోడవరపు భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## దేశం పార్టీ కార్యాలయం అద్దెకు ఇవ్వబడును.



**కొత్తూరు మార్చి 02(మేజర్ న్యూస్ )** తెలుగుదేశం పార్టీ కార్యాలయం అద్దెకు ఇవ్వబడును. ఇది ఎక్కడో కాదు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల పార్టీ కార్యాలయం దుస్థితి. సోమవారం వారం నాడు మూసివేసిన కార్యాలయం షట్టర్ కు పెట్టిన పోస్టర్. ఈ కార్యాలయాన్ని గత ఏడాది పాతపట్నం ఎమ్మెల్యే అట్టహాసం గా ప్రారంభోత్సవం చేసి మండల కార్యకర్తలకు అంకితం చేశారు. ఈ కార్యాలయ భవనం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ చోడవరపు రాము తాలుకది. ఈ విషయం పై రాము వద్ద ప్రస్తావించగా తాను ఒక సంవత్సరం వరకు అద్దె తీసుకోకుండా ఇస్తానని చెప్పానని , తాను ఇచ్చిన గడువు పూర్తయి నందున అద్దెకు ఇవ్వబడునని రాము తెలియ జేశారు. దేశం పార్టీ కార్యాలయం శ్రీకాకుళం రోడ్ లో గల భవనానికి మండల కమిటీ నేతలు ప్రారంభించనున్నట్లు సమాచారం.

## సమస్యల పరిష్కారానికై చలో విజయవాడ




**- నరసన్నపేటలో అంగన్వాడీల భారీ మద్దతు ర్యాలీ..**

**- అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి.**

**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్ :**అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి డిమాండ్ల ల తో చలో విజయవాడకు మద్దతుగా నరసన్నపేటలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన స్థానిక ఎండిఓ ఆఫీస్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగింది ఈ కార్యక్రమం నకు ఉద్దేశించి అంగనవాడి అధ్యక్ష ,కార్యదర్శులు సరోజినమ్మ, పి.భాగ్యలక్ష్మి నరసన్నపేట సిఐటియు మండల కన్వీనర్ వై చలపతిరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్వాడీల 42 రోజులు సమ్మె సందర్భంగా అంగన్వాడీల దీక్ష శిబిరాల వద్దకు వచ్చి గత ప్రభుత్వం మహిళల ప్రభుత్వం కాదు మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఉద్యోగ భద్రత కల్పిస్తాం కనీస వేతనాలు అమలు చేస్తాం మహిళలుగా గౌరవించడం లేదని గుర్తు చేస్తూ , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య లు పరిష్కారం చేస్తాం వాగ్దానం చేసి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ సమస్యలు పరిష్కారం చేయలేదని గుర్తు చేస్తూ ఎద్దవా చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను పక్కనపెట్టి వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. ధరలు పెరుగుదల కు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం వల్ల పిల్లల విద్య, కుటుంబ ఆరోగ్యము చేయించుకోలేకపోతున్నారని తెలిపారు. 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని , మెనూ చార్జీలు పెంచి ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుటి అమలకు గైడ్లైన్స్ రూపొందించాలని కోరారు. పెండింగ్ ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను ఖాళీగా ఉన్న వర్కర్లకు భర్తీ చేయాలని, ప్రీ స్కూలు బలోపేతం చేయాలి పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మే నెలలో పూర్తిగా వేసవి సెలవులు ఇవ్వాలని అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్చాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కాళ్ల నరసింహ, తలసముద్రం మోహన్రావు టి అమరావతి పి .సులోచన ఆర్ రోహిణి ,కే లక్ష్మి కే దాలమ్మ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు డి ఉమా కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు

## రిజర్వ్ స్థలంపై గ్రీవెన్స్ లో



**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్ నాలుగవ వీధి రిజర్వ్ స్థలం ఆక్రమణకు గురవుతుందని వీధివాసులు జిల్లా గ్రీవెన్స్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. గతంలో తాము గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, సమస్య పరిష్కరించకుండా సమస్య పరిష్కరించినట్లు గ్రామపంచాయతీ ఈవో తమకు తెలియజేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం మళ్లీ ఆక్రమణ మొదలైందని అధికారులు పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ వెంటనే ఎంపీడీవో ద్వారా తక్షణమే చర్యలు తీసుకోవాలని డీపీఓ కు ఆదేశించారు. గాంధీనగర్ నాలుగు పరిధిలోని రిజర్వ్ స్థల సమస్య పరిష్కారానికి అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

## కొత్త కర్ర చెరువులో చేరుతున్న



**- దుర్గంధం, దోమ వ్యాప్తి తో స్థానిక ప్రజలు ఇబ్బందులు..**

**- సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సమస్యపై వినతి పత్రం.**

**- పరిశీలించి చర్యలు చేపడతామన్న ఈవో..**

**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మేజర్ పంచాయతీ గాంధీ నగర్ 4, ప్రశాంతి నగర్ ప్రాంతంలోని కొత్త కర్ర చెరువు డ్రైనేజ్ మురుగు నీటితో నిండిపోవడం వల్ల దుర్వాసన, దోమల వ్యాప్తి అధికంగా ఉందని, గ్రామపంచాయతీ తగిన చర్యలు చేపట్టాలని సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఇందిరానగర్, హాట్కో కాలనీ, వంశధార కాలనీ ప్రాంతాల నుండి మురుగునీటిని తీసుకొచ్చే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మెయిన్ పైప్ లైన్ విరిగిపోవడం వల్ల మొత్తం డ్రైనేజ్ నీరంతా కొత్త కర్ర చెరువులోకి చేరుతుంది. గత రెండు సంవత్సరాల నుండి డ్రైనేజ్ మురుగునీరు చెరువులో చేరి దుర్గంధ భరితంగా మారింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ ను మరమ్మత్తులు చేసి, చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు చేపట్టాలని గాంధీ నగర్ ప్రశాంతి నగర్ వాసులు గ్రామపంచాయతీకి విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నరసన్నపేట సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ సంఘం ప్రతినిధులు అధ్యక్షులు సువ్వారి మురళీధరరావు ఆధ్వర్యంలో గాంధీనగర్ 4 ప్రశాంతి నగర్ లో అండర్ డ్రైనేజీ పైప్ లైన్స్ విరిగిపోయి మురికి నీరు కొత్త కర్ర చెరువు లో కలిసి ఆ ప్రాంత ప్రజలు సుమారు 200 కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కుట్టి వ్యాధుల బారిన పడుతున్నారని మా సమస్య పరిష్కరించాలని నరసన్నపేట పంచాయతీ ఈఓ కు సంఘ ప్రతినిధులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన ఈవో స్వయంగా పరిశీలించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జాయింట్ సెక్రటరీ కాసిన రమేష్, కోశాధికారి ఉప్పాడ పూర్ణారావు, సభ్యులు శిగిలిపెల్లి ఆనందరావు ఇప్పిలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి..ప్రాణాలను కాపాడండి.




**పలాస, మార్చి 2, మేజర్ న్యూస్:**యువత రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి అని ఆస్ట్రేలియా వైద్యులు రాజేష్ దేవరకొండ కోరారు. ఆస్ట్రేలియాలో వైద్య సేవలు అందిస్తున్న దివంగత మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథంకు వరుసకు, అల్లుడు అయిన రాజేష్ సోమవారం డాక్టర్ కణితి విశ్వనాథం మూడవ వర్ధంతి సందర్భంగా స్థానిక డాక్టర్ వి కణితీష్ ప్రభుత్వ ఐటిఐ లో ప్రాణదాత రక్త నిధి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ రాజేష్ రక్తదానం చేసి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. రక్తదాన శిబిరంలో సుమారు 70 మంది విద్యార్థులు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో డిడిఓ బెలమర రఘురాం, ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్, సిబ్బంది రవికుమార్, శ్రీదేవి, బి వి ఆర్ కిషోర్,కే కుమారస్వామి, డి.ఆర్.ఎం చౌదరి, ప్రాణదాత రక్తనిధి మేనేజర్ సాయి మహంతి, వైద్యులు జుత్తు చిన్ని, స్వరూప్,మౌళి, పుష్ప, మాధవ్,సాయి తదితరులు పాల్గొన్నారు

# సూర్య" కథనానికి స్పందన



**- లేఅవుట్ లో ఆక్రమణలు గుర్తించిన అధికారులు**

**సంతబొమ్మాళి, మర్చి 2,మేజర్ న్యూస్** :మండలం లో నౌపడ పంచాయతీ పాలనాయుడుపేటలో ఎల్ పి నెంబర్ 324 ,325 లోవేసిన లే అవుట్ లో ఆక్రమణలను రెవెన్యూ ,పంచాయతీ అధికారులు గుర్తించారు. పాల్ నాయుడుపేటలో అక్రమ లేఔట్ అనే శీర్షిక శనివారం "సూర్య" దినపత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. సోమవారం మండల సర్వేయర్ సుభాష్ ఆధ్వర్యంలో లేఅవుట్ ను పరిశీలించి సర్వే చేశారు. గ్రామకంఠం సంబంధించి 7 సెంట్లు ,వంశధార కాలువకు సంబంధించి రెండు సెంట్లు మొత్తం తొమ్మిది సెంట్లు ఆక్రమణలకు గురైనట్లు తేల్చారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని మార్కింగ్ చేశారు. అక్కడ మార్కెట్ విలువ సెంటు నాలుగు లక్షల రూపాయలకు పలుకుతుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పాడ ఉమాపతి, విలేజ్ సర్వేయర్ త్రిమూర్తులు ఉన్నారు. మరోపక్క ఎల్ పి నెంబర్ 324, 325లో 80 సెంట్లు భూమి కోర్టు పరిధిలో ఉందని ఎటువంటి కయవిక్రయాలు చేయకూడదని స్పందనలో తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



**పలాస, మార్చి 2, మేజర్ న్యూస్:** ఈనెల 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను అధిక సంఖ్యలో కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి కోరారు. పలాస బార్ అసోసియేషన్ న్యాయవాదులు మరియు పలాస వజ్ర పొత్తూరు పోలీసు సిబ్బందితో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో సివిల్ కేసులు,మనోవర్తి కేసులు,రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు కూడా రాజీ చేసుకుని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, వజ్రపుకొత్తూరు ఎస్సై నిహాల్ తో పాటు సీనియర్,జూనియర్ న్యాయవాదులు,పలాస,వజ్రపుకొత్తూరు పోలీసు సిబ్బంది,న్యాయవాదుల గుమస్తాలు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



**సంతబొమ్మాళి, మర్చి 2,మేజర్ న్యూస్** :మండలంలో మరువాడ పంచాయతీ పరిధిలోని ఎం. మరువాడ గ్రామంలో రూ.2,40,0000 వ్యయంతో నూతన సిమెంట్ రోడ్లకు గ్రామ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనలక్ష్మి దాసరాజు గ్రామ అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువసేన టీం సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**22 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**

**పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు**

**కోటబొమ్మాళి, మార్చి 02, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద



ప్రజలకు వరం లాంటిదని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో 22 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 19 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి



చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పటివరకు 3 వందల మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల ను ఆర్థిక సహాయం కింద అందించిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమంతోపాటు ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు.

## - 5 లక్షల చంద్రన్న మత్స్యకార బీమా అందజేత

మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. జీవనాధారమైన సముద్ర వేటకు వెళ్లి ప్రమాదవసత్తు మరణించిన సంతబొమ్మాళి మండలం పిట్టవాని పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు గొర్లె రామారావు కుటుంబానికి మత్స్యకారుల సేవలో భాగంగా రూ.5 లక్షల చంద్రన్న మత్స్యకార బీమా నగదు చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తుందని అన్నారు.

## - స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఆశయమని మంత్రి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తిని పల్లెలకు సైతం విస్తరింపజేసేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచన చేసింది. అందులో భాగంగా స్వచ్ఛ రథం ప్రవేశపెట్టి ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందనని అన్నారు. నందిగాం మండలం కాపు తెంబూరు గ్రామానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మి, కామేశ్వర రావు,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు చింతాడ చంద్రశేఖర్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజ్ పాత్రో, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం

**- 8న వైకాపా జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**

**- జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ వెల్లడి**



**శ్రీకాకుళం /పోలాకి, మార్చి 2, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8వ తేదీన జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కార్యాలయంలో మహిళా నేతలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు ఉదయం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, మహిళా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఆడబిడ్డలకు అండగా నిలిచింది జగన్ ప్రభుత్వమే.. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సాధికారత అంటే వైఎస్సార్, ఆ తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన మాత్రమే గుర్తుకొస్తుందన్నారు. గత ఐదేళ్లలో ప్రతి పథకాన్ని మహిళల పేరుతోనే అందించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా మహారాణులుగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. మహిళా భద్రత కోసం ప్రవేశపెట్టిన దిశ యాప్, పోలీస్ స్టేషన్లను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ పిరియా విజయ మాట్లాడుతూ.. కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరవు అన్నారు. ఎన్నికల ముందు ఆకర్షణీయమైన హామీలతో మహిళలను నమ్మించిన చంద్రబాబు, అధికారంలోకి రాగానే వారిని గాలికి వదిలేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా మహిళలకుమొండిచేయి చూపడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. పార్టీ నేతలు ఎం.వి. పద్మావతి, చల్ల అలివేలు మంగ, సుగుణ, ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, అందవరపు సూరిబాబు మాట్లాడుతూ.. కూటమి పాలనలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మహిళలు అదృశ్యమవుతున్నారని గగ్గోలు పెట్టిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు అధికారంలో ఉండి వారిని ఎందుకు ఇళ్లకు చేర్చడం లేదు?.. అని నిలదీశారు. సుగాలి ప్రీతి కేసులో పవన్ వైఖరి చూస్తుంటే మహిళలపై ఆయనకున్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.

## ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు



**మెలియాపుట్టి. మార్చి 2. మేజర్ న్యూస్**:మెలియాపుట్టి మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అమీర్ అలీని మెలియాపుట్టి మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కి మండల వైసీపీ నేతలు వెళ్లి నూతన ఎస్ఐ అమీర్ ఆలీకిశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైని దుశ్శాలువాతో వారు ఘనంగా సత్కరించి, మొక్కను అందజేశారు. మెలియాపుట్టి మండలంలో అసాం ఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని కోరారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేయాలని వారు విన్నవించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ ,పల్లి యోగి, ఉర్లాన రవికుమార్,బోసి రామారావు, గణేష్ ప్రధాన్, వై. ఈశ్వరరావు, ఉర్లాన ఋషి, వి. శంకరరావు, కోట సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు శత శాతం చేయాలి



**మెలియాపుట్టి. మార్చ్ 2. మేజర్ న్యూస్**:పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు , నాన్ టాక్స్ వసూలు శత శాతం చేయాలని ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండలంలో చాపర ,వసుంధర ,మెలియాపుట్టి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు, నాన్ టాక్స్ చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్ అన్నారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో. అప్పయ్య, కిషోర్, స్వాతి ఢిల్లీ రావు తదితరులు ఉన్నారు.

## పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ..



**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి గ్రాండ్ 2 పరీక్షలను, 9వ తరగతి ఎస్.ఏ 2 పరీక్షలను సోమవారం సాయంత్రం పరిశీలించారు. పరీక్షలను పబ్లిక్ తరహాలో నిర్వహించాలని సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలు నిర్వహణపై పలు సూచనలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజాగ్ని వేడుకలు



**పలాస, మార్చి 2, మేజర్ న్యూస్**:కాశీబుగ్గ ఒరియా బ్రాహ్మణులు ఆధ్వర్యంలో రాజాగ్ని (మఘా)వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా పాల్గుణ శు క్ల చతుర్దశి నాడు ఈ వేడుకలను నిర్వహిస్తుంటారు. కాశీబుగ్గ పాత జాతీయ రహదారి బంకేశ్వరీ అమ్మవారు ఆలయం వద్ద ఒరియా బ్రాహ్మణులు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఒరియా బ్రాహ్మణ సంఘం పెద్దలు మాట్లాడుతూ మానవునిలో ఉన్న కామ, క్రోధ, మధ, వాత్సల్యాలు, అసూయలను ఆధ్యాత్మిక భావాలతో జయించాలన్నదే ఈ రాజాగ్ని (మఘ)వేడుకల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం ఒడియా బ్రాహ్మణులు ముఖ్యంగా యువకులు అధిక సంఖ్యలో బంకేశ్వరీ అమ్మవారి జన్మస్థానమైన ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా దుమ్లా వాషిని అమ్మవారి దర్శనానికి పయనమయ్యారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



**కోటబొమ్మాళి, మార్చి 2, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 1 నుండి 3 వరకు జరుగుతున్న కొత్తపల్లి శ్రీ శ్రీ శ్రీ రాధాకాంత స్వామి డోలోత్సవాలలో భాగంగా మొదటి రోజు కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సీతా స్వయంవరం అనే హరికథా గానం విశేషంగా ఆకట్టుకుంది. అంతరించిపోతున్న హరికథ, ఒగ్గుకథల ద్వారా విలువలను, తెలుగు మాధుర్యాన్ని చెవులకు విన సొంపుగా దైవ కార్యాలలో ఈ రోజుల్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్న పిల్లలపై ప్రశంసల వర్షం కురిపించారు. డ్రగ్స్ వద్దు అంటూ చెప్పిన ఒగ్గుకథ, “జస్ట్ సే నో” అని చెప్పే నాటికను ప్రేక్షకులు ఆనందించారు. ఇలాంటి వేదికలద్వారా ప్రభుత్వ బడులలో ప్రవేశాల పెంపుకు కృషి చేస్తున్నట్లు ప్రధనోపాధ్యాయురాలు కొర్లం శాంతి కుమారి చెప్పారు . కళావిలువల పునరుజ్జీవనం కు కృషి చేస్తున్న గైడ్ టీచర్ షణ్ముఖ మాస్టర్ సేవల పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమ మట్టి తవ్వకాలు

- చెరువులను చుట్టేస్తున్నారు..- రాజకీయ ప్రోద్బలమే కారణం..



**నరసన్నపేట మార్చి 2 మేజర్ న్యూస్** : నరసన్నపేట, పోలాకి మండలలోని ప్రభుత్వ భూములు, చెరువుల్లో మట్టి, కొండల్లో కంకరను అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. తరలించేస్తున్నారు. అధికారులకు అందిన ఆమ్యామ్యాలతో కొంతవరకు వారికి సహకరిస్తూ వ్యవహారం ముందుకు సాగిస్తున్నారు. ఈ పరిస్థితి రెండు మండలాల్లోని పలు గ్రామాల్లో జోరుగా కొనసాగుతుంది. జమ్ము, సత్యవరం, దూకలపాడు, గొట్టిపల్లి, రెడ్డికపేట, తామరాపల్లి, దేశవానిపేట, బొరిగివలస తదితర గ్రామాల్లో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. సమీపంలో ఉన్న కొండలను గుట్టలను కూడా తవ్వేసి ప్రకృతి సంపదను కొల్లగొడుతూ ట్రాక్టర్లు, టిప్పర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు. తాజాగా జమ్ము జంక్షన్ వద్ద ఉన్న పాపయ్య చెరువులో మట్టి తవ్వకాలు భారీ ఎత్తున చేపట్టారు. మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించారు. ఇక్కడతో ఆగకుండా చెరువుగట్టును సైతం పూర్తిగా ఛిద్రం చేసారు. నరసన్నపేట పట్టణంలో చెరువులన్నీ ఇప్పటికే అన్యాక్రాంతమయ్యాయి. రాజకీయ ప్రోద్బలంతో చెరువులను స్వాంతాలు చేసుకున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఎక్కడో మిగిలి ఉన్న ఇలాంటి చెరువులను నేడు కనుమరుగు చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు మొదలుపెట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## గౌడ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మెలియాపుట్టి. మార్చి 2. మేజర్ న్యూస్**:మెలియాపుట్టి మండలం రాజపురం గ్రామానికి చెందిన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ మాతృమూర్తి కమల గౌడ్ అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని రాజపురం గ్రామంలోని ఆయన స్వగృహానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆయనకు పరామర్శించారు. ఈ సందర్భంగా కమల గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, తామాడ భాస్కరరావు, పైడిరాజు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవముగా శ్రీ రాధా గోవిందస్వామి తిరువీధి



**మెలియాపుట్టి. మార్చ్ 2. మేజర్ న్యూస్**:మెలియాపుట్టి శ్రీ రాధా గోవిందస్వామి వారి తిరువీధి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం మెలియాపుట్టి శ్రీ రాధా గోవిందస్వామి ఆలయములో వేలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పూర్వం నుండి రాజుల కాలం నుండి స్వామివారి మగ తో పాటు తిరువీధి కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆలయములో వేలాదిమందికి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. భోజనాల అనంతరం శ్రీ రాధా గోవింద స్వామికి ప్రత్యేక పల్లకిలో హరే రామ హరే కృష్ణ ,ఓం నమో నారాయణాయ ,ఓం గోవిందా గోవిందా అంటూ భక్తులు నామ జపాలు చేస్తూ, భక్తిశ్రద్ధలతో గ్రామములో తిరువీధి కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఇంటి దగ్గర స్వామివారికి ధూప ,దీప ,నైవేద్యాలు మంగళహారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజలు చేస్తారు. ఆలయ అర్చకులు గోకుల్ కృష్ణ రథో, సత్యనారాయణ ,రాదో,తిరు స్వామి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి తిరు వీధిలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## 255 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

**టెక్కలి మార్చి 2 మేజర్ న్యూస్** :మండలం లో బూరగాం, నందిగాం మండలం లో లఖిదాసపురం, నర్సిపురం, దేవళభద్ర, నందిగాం, పెద్దతామరాపల్లి, నౌగాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, నందిగాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 255 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ప్రతి విద్యార్థికి ప్లాంక్,పెన్, పెన్సిల్ పంపిణీ కార్యక్రమం చేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. టెక్కలి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో సుమారు1500 మందికి స్టేషనరీ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మా అభయం యువజన సేవా సంఘం పై నమ్మకంతో ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన దాతలందరికీ అభయం యువజన సేవా సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, సంఘ సభ్యులు ధర్మవరపు పూర్ణాచారి, యన్ సింహాచలం, అద్దాల వీరభద్రాచారి పాల్గొన్నారు.

# వేరుశెనగ వంటలు దిగుబడి పై శిక్షణ కార్యక్రమం



**కోటబొమ్మాళి, మార్చి 2, మేజర్ న్యూస్:**కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్ర పురంలో నూనె గింజల పంటలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కే జగన్ మోహన్ రావు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ, ఎరువులు యాజమాన్యం పై రైతులకు పలు సూచనలు చేశారు. వేరుశనగ పంటలలో ముఖ్యంగా తెగుళ వలన మొక్కలు చనిపోయి దిగుబడులు తగ్గుతాయని, మొక్కలు చనిపోకుండా ట్రైకోడెర్మా విరిడి అనే జీవన మందును గెత్తం లో కలిపి గంట పొలంలో వేసుకోవడం వలన తెగుళ్లను నివారించవచ్చునని తెలిపారు. అలాగే ఒక చదరపు మేటరుకు 33 మొక్కలు ఉన్నట్లు చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. గోవిందరావు, ఎంపీఈఓ టీ లావణ్య, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

**- అచ్యుతాపురం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు- ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు - అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలుకు నిరంతర కృషి ప్రభుత్వ విప్ తోయక నాగేశ్వరరావు జూనియర్**



**అచ్చుతాపురం మార్చి 2 మేజర్ న్యూస్:** మునుపెన్నడు లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని... అదే విధంగా అంగన్వాడీ కార్య కర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలమంచిలి నియోజవర్గ అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు జూనియర్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావే శంలో అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు మాట్లా డారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎన్నికల సమ యంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. అధికారం లోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దన్న విషయమును గుర్తు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి 86.68 లక్షల రూపాయలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతోపాటు అంగన్వాడీ లకు ప్రతి నెల ఒకటో తేదీన వేత నాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల అలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం 58,204 మంది అంగ న్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయం తో 5 జి స్మార్ట్ ఫోన్లు అందించడం జరిగిందన్నారు. ఈస్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్ధవంతంగా సేవలు అందుతు న్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 98 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని వెల్లడించా రు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసింద న్నారు గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే రూ. 20 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 9నెలల్లోనే అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ లకు టి వీలు ఆర్ ఓ ప్లాంట్ లు, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు అవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రా లను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా కూటమి ప్రభుత్వం అప్గ్రేడ్ చేయడం జరిగిందని 'పేర్కొన్నారు. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్ పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయ కులను నియమించడం జరుగు తుందన్నారు. అంగన్వాడీలు ప్రతి పాదించిన డిమాండ్లలో 9 డిమాం డ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభు త్వం కృష్ణా చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యో గులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్వా హకం వల్ల రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసిందన్నారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదా యంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## భూసార పరీక్షలపై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన



**రావికమతం మార్చి 2 మేజర్ న్యూస్ :** భూసార పరీక్షలు పై మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. రావికమతం రమేష్ బాబు ఆధ్వర్యంలో అనకాపల్లి భూసార కేంద్ర సహాయ సంచాలకులు జయప్రసాద్ భూసార పరీక్షలు వలన కలుగు ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. గ్రామంలో 50 మంది రైతులకు చెందిన భూముల్లోని మట్టి ని సేకరించి మట్టి పరీక్షకు అవసరమైన తమ వెంట తీసుకువచ్చిన కిట్ సహాయంతో మట్టిలో ని భూసార పరీక్షలు చేశారు. దీనివలన భూమిలోని పోషక విలువలు ఖనిజాలు వివరాలు తెలుస్తాయన్నారు. సారవంతమైన పంటలకు ఏ పోషక విలువలు అవసరమో ఈ పరీక్షల వలన

## జీడికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**- కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు ఇవ్వాలి- చింతలపూడి సచివాలయం వద్ద గిరిజన రైతులు ఆందోళన**

**దేవరాపల్లి, మార్చి 2, మేజర్ న్యూస్ :** జీడి పంటకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు ఆందోళన చేపట్టారు. మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కోనుగోలు చేయాలని, కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు ఇవ్వాలని, ఇతర దేశాల నుండి దిగుమతి అవుతున్న జీడి పిక్కలను తక్షణమే నిలుపుదల చేయాలని, ఈ ప్రాంత జీడి పిక్కలపై అసెంబ్లీలో చర్చించి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తు సోమవారం చింతలపూడి సచివాలయం ఎదుట పెద్ద ఎత్తున గిరిజన రైతులు నిరసనకు దిగి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. విరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బి. టి దొర పాల్గొని మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి,పామ్ ఆయిల్ పంటలకు మద్దతు ధర ప్రకటి స్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయమన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర, మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు. జీడీ రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జీడికి మద్దతు ధర కోసం జిల్లా వ్యాప్తంగా అందోళనను చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఎం.ఎర్రునాయుడు, జె. ఈశ్వరావు, దాయిరి ఈశ్వరావు, గమ్మెల శ్రీను, చిన్నారావు, సావు రాము, పోయిరి రాము, ఇరట ఈశ్వరావు, పాంగి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రపు నాచు సాగుతో మత్స్యకార మహిళలకు ఉపాధి



**అచ్యుతాపురం మార్చి 2 మేజర్ న్యూస్:**సముద్ర నాచు సాగు, ఉత్ప త్తులతో మత్స్యకార మహిళ లకు మెరుగైన ఉపాధి లభి స్తుందని అమృత విశ్వవి ద్యాలయ రిసోర్స్ పర్సన్ శ్వేత అర్పిత అన్నారు. తం తడి తీరంలో అమృత విశ్వవిద్యాలయం (కేరళ రాష్ట్రం) వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. స్వయంశక్తి సంఘాలకు సముద్ర నాచు ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానాన్ని అమృత యూనివర్సిటీకి చెందిన రీసోర్స్పుర్సన్స్ జిత్తు, బాను, కృష్ణ వంశీ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి, కూటమి నాయకులు బి కృష్ణారావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కే సత్యనా రాయణ, ఏపీఎం ఎస్ శ్రీనివాసరావు శ్రీనిధి మేనేజర్ గ్రేస్, సిసి దేవుడు, వివో ఏ శ్రీను, లీలా, పుష్ప డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నాతవరంలో చెత్త సేకరణ ట్రాక్టర్లు ప్రారంభం



**నర్సీపట్నం మార్చి 2 మేజర్ న్యూస్;**నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో ఎంబి.పట్నం, చెర్లోపాలెం, చమ్మచింత, వైడి.పేట, గునుపూడి గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతన చెత్త సేకరణ ట్రాక్టర్లను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు కరక సత్యనారాయణ, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, టీడీపీ నాతవరం గ్రామ అధ్యక్షులు సూరిబాబు, డిప్యూటీ ఎంపిడిఒ సత్య శ్రీనివాస్, మండల పరిషత్ ఏవో పి.పార్ధసారథి, ఐదు పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటిసిలు, టీడీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం





**దేవరాపల్లి, మార్చి 2, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం దేవరాపల్లి గ్రామంలో శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ,, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకట రమణ, పి ఏ సి ఎస్ అధ్యక్షులు పూడి సత్యారావు, శరఖాన సూర్యనారాయణ, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంధం అప్పలరాజు, లక్కరాజు వెంకటలక్ష్మి, వెత్యా రమేష్, ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం చైర్మన్ గుల్లిపల్లి మురళి కృష్ణ, చల్లా తాతయ్యలు,దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు,కొల్లి సురేష్, గవిరెడ్డి సింహ, జ్వాలా , సబ్బవరపు మాలిబాబు, సిహెచ్. వెంకటరమణ (బాలు) తదితరులు పాల్గొన్నారు.

## కాశీపురం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**దేవరాపల్లి, మార్చి 2, మేజర్ న్యూస్ :** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కె.వి. రమణ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాలని అందుకోసం విద్యార్థులు కష్టమని భావించకుండా ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపుని తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యుత్ తో పాటు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని అప్పుడే సమాజంలో చక్కటి గుర్తింపు లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు ఆర్. సుజాత, ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను, పరీక్ష సామాగ్రి దాత గంగవంశం సంతోష్, ఉపాధ్యాయ బృందం, తదితరులు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనపర్తి సర్పంచ్ ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు

**-నాపై పలుమార్లు దాడి చేస్తున్నారు వారిపై తగు చర్యలు తీసుకోండి అంటూ ఫిర్యాదు**



**అచ్చుతాపురం మార్చ్ 2 మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ అనకాపల్లి జిల్లా అనకాపల్లి ఎస్పీ ఎస్పీ కు అందజేసిన వనపర్తి గ్రామపంచాయతీలో మీటింగ్ల సెక్రెటరీ నన్ను రాత్రి రెండు గంటల వరకు నిర్బంధించి విషయంపై చర్యలు తీసుకోవాలని నేను వనపర్తి సర్పంచ్ గా పనిచేస్తున్నాను తేదీ 27 1 26 నా గ్రామ సభ మరియు గ్రామపంచాయతీ మీటింగ్ నిర్వహిస్తున్న సమయంలో రెడ్డి వెంకట్ నగేష్ గొప్ప నర్సింగరావు తన అనుచరులతో వచ్చి సెక్రెటరీ నన్ను దుర్భాషలాడి మాపై దాడి చేయటకు ప్రయత్నించి తలుపులు వేసి వెనక్కి వెళ్ళిపోయారు మమ్మల్ని తలుపులు వేసి లోపల నిర్బంధించారు మేము ముందుగా అందరి వార్డ్ నెంబర్స్ కి నోటీసులు ఇచ్చి ఉన్నాము 5 ను వాడే నలుగురు వార్డ్ నెంబర్ లో హాజరుకాకుండా పండికొచ్చి ఈ మీటింగ్ రద్దు చేయాలని గొడవకు దిగారు గతంలో ఏదైతే గ్రామ కంఠం 2.1/2 సెంట్లు ఉంది దానిపై హైకోర్టు నుంచి ఇచ్చిన జూ4152/2/2025 డబ్ల్యూ పి 16493/2025 లో ఇచ్చిన తుది ఉత్తరవాలను గ్రామపంచాయతీలో వారి దృష్టికి మా సెక్రెటరీ దృష్టికి తీసుకువచ్చారు అలా ఎందుకు తీసుకొచ్చారని అలా ఎందుకు తీసుకొచ్చారని నాపై సెక్రటరీ పై విరుచుకుపడ్డారు మా సెక్రెటరీ వారికి వివరించాలని ప్రయత్నించడం జరిగింది ఇంటికి కారులో వెళుతుంటే వారు వెళ్ళనివ్వకుండా మమ్మల్ని సచివాలయం లో నిర్బంధించారు సుమారు రాత్రి రెండు గంటల వరకు మమ్మల్ని వెళ్లకుండా అడ్డుకోవడం జరిగింది పోలీసులు నచ్చచెప్పిన వినలేదు నేను ఎస్పీ గారికి ఫోన్ చేశాను తర్వాత ఎక్కువ మంది పోలీసులు వచ్చి మమ్మల్ని విడిపించడం జరిగింది గతంలో కూడా ఇదే విషయంలో నాయక డి పట్టా సర్వే నంబర్ ఒకటో ఉన్న2.25 ఎకరాలు భూమి లాక్కోవడానికి రజకులను రెచ్చగొట్టి భూమిని ఆక్రమించడానికి పాలు ప్రయత్నం చేశారు నగేష్ తల అనుచరులు నాపై దాడి చేయడానికి అర్ధరాత్రి నా ఇంటిపై గొడవకు దిగారు నా భర్త మరణించడం వలన నేను ఒక్కదాన్నే అవడం వలన నాపై దాడి చేస్తున్నారు అప్పటికే సి అచ్చుతాపురం సిఐ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అప్పుడు కంప్లీట్ ను సీరియస్ గా తీసుకొని ఉంటే ఇప్పుడు ఎలా జరిగేది కాదని సర్పంచ్ అనురాధ కంప్లీట్ ద్వారా ఎస్పీ గారికి కంప్లీట్ చేయడం జరిగింది అనే సర్పంచ్ చుక్క అనురాధ తెలిపారు

## ఎర్రవరం గ్రామంలో ఇంటింటి కొళాయిల పనుల



**అచ్చుతాపురం మార్చ్2, మేజర్న్యూస్,:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామం జిల్లా పరిషత్ సుమారు 15 లక్షల రూపాయలు నిధులతో ఎర్రవరం గ్రామంలో ఇంటింటి కొళాయిల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మిరాము స్వయంగా పనుల వద్దకు చేరుకుని పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పరిశీలిస్తున్నారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు వేగంగా చర్యలు చేపడుతున్నారు.

## మూడు దశాబ్దాల తరువాత స్నేహసందడి



**-కొండకర్ల ఆవ వద్ద పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక**

**అచ్యుతాపురం, మార్చి 2మేజర్ న్యూస్:** మూడు దశాబ్దాల అనంతరం బాల్య స్నేహం మళ్లీ వికసించింది. 1994--95 విద్యా సంవత్సరంలో అచ్యుతాపురం జడ్పీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కొండకర్ల ఆవ వద్ద ఆత్మీయంగా కలుసుకున్నారు. ఆనాటి రోజులను, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్నేహితులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని, కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. విద్యార్థి దశలో కలిసి గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ నవ్వులు పూశాయి. చదువుల రోజుల్లో చేసిన సరదా సంఘటనలు, ఉపాధ్యాయుల మార్గదర్శనం, క్రీడా పోటీలు అన్నీ మళ్లీ కళ్లముందు కదిలాయి. ఈ కార్యక్రమంలో మద్దిల నానాజీ, ద్వారపురెడ్డి బాజ్జీ, సత్తిబాబు, గోవాడ నాయుడు, హరికృష్ణ, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి సమావేశాలు స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని, ప్రతి సంవత్సరం కలుసుకోవాలని వారు నిర్ణయించారు.

## ప్రశాంతంగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఇంటర్మీడియట్ పరీక్షలు



**అనకాపల్లి, మార్చి 2, మేజర్ న్యూస్:** జిల్లాలో 2వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఇంటర్మీడియట్ పరీక్షలు 6 కేంద్రాలలో జరుపబడుతున్నాయని జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1024 మందిగాను 922 మంది హాజరయ్యారని, రెండు పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించానన్నారు. తనిఖీ బృందాలు మొత్తం 6 కేంద్రాలను సందర్శించడం జరిగిందని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు, అదే విధంగా జిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని కేంద్రాలలో పోలీస్ బందోబస్తు, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు

## విద్యార్థులకు మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



**మునగపాక మార్చి 2 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం మునగపాకలోని ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై పి ప్రసాద్ రావు పర్యవేక్షణలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళా సాధికారత, లింగ సమానత్వం, మహిళల హక్కులు మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది ధనరాజ్, రమణ, గణేష్, మూర్తి,తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి దివ్యాంగులకు బస్సులో ఉచిత ప్రయాణం



**మునగపాక మార్చ్ 2 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఇంద్రధనస్సు పథకం కింద నేటి నుంచి దివ్యాంగులకు( వికలాంగులకు) బస్సులో ఉచిత ప్రయాణాన్ని కల్పించిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు, మహిళలకు అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం తరహాలో 40 శాతం కంటే ఎక్కువ శాతం ఉన్న వికలాంగులకు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సహా ఐదు రకాల ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, దీనికిగాను సదరం సర్టిఫికెట్, స్మార్ట్ కార్డు, చూపించి జీరో టికెట్ పొందవలెనని పెంటకోట విజయ్ తెలిపారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మేధాశక్తితో సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా సంక్షేమ పథకాలను అమలు చేసే ఘనత మన కూటమి ప్రభుత్వాన్ని దేనిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ తెలిపారు

## మాతృభాషను కాపాడుకోవాలి



**మాకవరపాలెం,మార్చి2,మేజర్ న్యూస్:** మాతృభాషను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని ఉత్తరప్రదేశ్ మాజీ అడిషినల్ డీజీ కిల్లాడ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మాకవరపాలెం ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. మాతృభాష పట్ల గౌరవం పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని, లక్ష్యాన్ని ఇప్పుడే నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు.పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కోరుకున్న చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు




**మాకవరపాలెం,మార్చి2,మేజర్ న్యూస్:** పంచాయతీ మాకవరపాలెం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్173 లో ఆక్రమణకు గురికాకుండా ముందస్తు చర్యలు భాగంగా సోమవారం పంచాయతీ కార్యదర్శి , సర్పంచ్ అల్లంపల్లి శిరీష ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ కౌశెట్టి చెరువును ఆనుకొని ఉన్న గ్రామ కంఠం భూమిని కొంతమంది ఆక్రమణ చేయుటకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. ఈ స్థలంలో ఎటువంటి ఆక్రమణకు పాల్పడిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ స్థలంలో రన్నింగ్ ట్రాక్, పార్కు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు.

# స్కూల్ టీచర్లకు కొత్త రూల్స్

**– అటెండెన్స్ నమోదుకు టైమింగ్స్ తప్పనిసరి, మిస్ అయ్యారో!**

**హుకుంపేట, మార్చి 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ స్కూల్ టీచర్లకు ముఖ్య గమనిక=అటెండెన్స్ విషయంలో కొత్త రూల్ అమల్లోకి వచ్చింది.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.. అటెండెన్స్ నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ప్రతీ రోజూ ఉదయం 9గంటలలోపే టీచర్లు స్కూళ్లకు రావాలని ఆదేశించారు.ఒకవేళ టీచర్లు కనుక పాఠశాలలకు ఉదయం 9గంటల తరువాత వస్తే ఆలస్యం( లేట్ఇన్) గా పరిగణిస్తామని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. అయితే టీచర్లకు గ్రేస్ పిరియడ్ (వెసులుబాటు సమయం )10 నిముషాల సమయం కూడా ఉంది.కాకపోతే నెలలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఉంటుంది. ఒకవేళ హాఫ్ డే లీవ్ (ఉదయం సెలవు పెట్టి మధ్యాహ్నం స్కూల్కు) పెట్టుకొని స్కూళ్లకు వచ్చేవారు మధ్యాహ్నం ఒంటిగంట లోపు రావాలని సూచించారు. ఒకవేళ ఆ తర్వాత హాజరు నమోదు చేస్తే లేట్ఇన్ గా పరిగణిస్తామని తెలిపారు. అదే ఉదయం స్కూల్ కు హాజరై హాఫ్ డే లీవ్ మధ్యాహ్నం సెలవు పెట్టినవారు 12.30 గంటల కంటే ముందు ఔట్ టైమ్ పెట్టకూడదన్నారు.ముందే వెళితే త్వరగా వెళ్లిపోయినట్లుగా పరిగణిస్తారు. ప్రైమరీ స్కూల్స్( ప్రాథమిక పాఠశాలలు) టీచర్లు సాయంత్రం 3.30గంటల కంటే ఒక నిముషం ముందు ఔట్ టైమ్ నమోదు చేస్తే ఎర్లీ ఔట్ గా పరిగణిస్తారు. సబ్ ప్రైమర్,హైస్కూల్ (ఉన్నత పాఠశాలల్లో )సాయంత్రం 4గంటల కంటే ఒక్క నిముషం ముందు ఔట్ టైమ్ నమోదు చేసినా అది ఎర్లీ ఔట్గా పరిగణిస్తారు. టీచర్లు ఎవరైనా ఒకవేళ ఉదయం ఇన్ టైమ్ నమోదు చేసి.. సాయంత్రం ఔట్ టైమ్ నమోదు చేయకపోతే మరో రూల్ తీసుకొచ్చారు. అలాంటి టీచర్లు ఉదయం హాజరు నమోదు చేసినవెంటనే స్కూల్ నుంచి వెళ్లిపోయినట్లుగా పరిగణిస్తారు. టీచర్లు ఈ మార్పులను కొత్త రూల్ను గమనించాలని పాఠశాల విద్యా శాఖ సూచించింది.




ఏపీ ప్రభుత్వ టీచర్ల అటెండెన్స్ విషయంలో పాఠశాల విద్యాశాఖ ప్రకటన సరికాదని పలు ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టీచర్ల అటెండెన్స్ విషయంలో నిముషం ఆలస్యమైనా గైర్హాజర్గా పరిగణిస్తామనడం సరికాదు అన్నారు. గతంలో అమలులో ఉన్న 10 నిముషాల గ్రేస్ పిరియడ్ను యధాతథంగా అమలు చేయాలి. హాజరు నమోదు యాప్ సక్రమంగా పనిచేయని సందర్భాల్లో ఉపాధ్యాయుల్ని బాధ్యులుగా చేయడం సరికాదు. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ భావనకు ఇలాంటి నిర్ణయాలు విరుద్ధం, అన్నారు. ఏపీ విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి అటెండెన్స్ విషయంలో ఏపీ పాఠశాల విద్యాశాఖ ఏ విధంగా ముందుకు వెళుతుంది అన్నది చూడాలి.

## ఉపాధి పనులు కల్పించాలని గిరిజనుల ఆందోళన



**డుంబ్రిగుడ, మార్చి 2, మేజర్‌న్యూస్:** ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో తూటంగి పంచాయతీ లాసేరు. బల్లగడ్డ గ్రామ గిరిజనులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కనీస వేతనం రూ600 లు చెల్లించాలన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పన్ని ప్రదేశంలో కనీస సౌకర్యాలు, మంచినీరు, టెంట్లు, ప్రధమ చికిత్స కిట్లు వంటి .సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరుకు పనులు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు వి బోనీశ్వరవు కె సత్యరావు, మాల్తీ,రాజు,నుకరాజు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీపట్నం రైతు భరోసా కేంద్రం సమీపంలో కారు

**– లారీ డీ..పలువురికి గాయాలు**

**హుకుంపేట, మార్చి 2, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం కాశీపట్నం రైతు భరోసా కేంద్రం సమీపంలో సోమవారం కారు –ఇసుక లారీ డీకొన్నాయి. అరకులోయ నుంచి శృంగవరపుకోట వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న లారీని డీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కారు –లారీ నుజ్జు నుజ్జు అవ్వగా కారులో బేలున్లు ఓపెన్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గిరిజన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**అరకులోయ, మార్చి 2, మేజర్‌న్యూస్:** గిరిజన రైతులకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర పట్టాదారు పాసు పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు. మీ భూమి–మీహక్కు భూ రీ సర్వే జరిగిన పిరిబంద గ్రామంలో గిరిజనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో పాటు పట్టాదారుల ఫోటోలతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. మండలంలోని సుంకరమెట్ట పంచాయితీకి చెందిన పిరిబంద ఆదిమ జాతి గిరిజన గ్రామంలో 69 మంది గిరిజన రైతులకు పట్టాదారు వాసు పుస్తకాలను పంపిణీ చేశారు.తమ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృష్ట్యా ఈ పుస్తకాలను రైతాంగం సద్వినియోగపరచుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కె. కుమారస్వామి,సుంకరమెట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ చినబాబు,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి.లక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.మహాదేవ్, తెలుగుదేశం పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు,డిప్యూటీ తహసిల్దార్ పి.గోవింద్,స్థానిక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి.శంకరరావు,గ్రామ రెవెన్యూ అధికారిణి బి. అమ్మలు,గ్రామ సచివాలయ సిబ్బంది,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యార్థినులకు విద్యాసామగ్రి పంపిణీ..



**డుంబ్రిగుడ, మార్చి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని పదోతరగతి పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి సురేష్కుమార్ సుమారు 38 మంది విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు వీలుగా అట్టలు, పెన్నులు, స్కేల్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్, టీఎస్ఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు కావస్తుందని, 11 మండలలో ఇలా విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్రతి ఏటా తనవంతు సహాయం కల్పిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలోని యూట్యూబ్ ఛానల్ ద్వారా మారుముల గిరిజన ప్రజాలకు సేవలందిస్తున్న సీతతో కలిసి అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి రైతులకు ఆర్గానిక్ పంటలపై అవగాహన



**అరకులోయ, మార్చి 2, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గిరిజన రైతులు,యువతకు గ్రామీణ వికాస్ సంస్థ ఆర్గానిక్ పంటలపై అవగాహన కల్పిస్తుంది.గిరిజన రైతాంగం కాయకష్టం చేసి పండించే పంటలపై నాణ్యత ప్రమాణాలు పాటించడంతోపాటు అధిక దిగుబడి సాధించేందుకు వీలుగా గ్రామీణ వికాస్ సంస్థ వ్యవస్థాపకుడు కిల్లో. వెంకటరావు అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నారు.రసాయనిక ఎరువులతో పంటలు పండించవద్దని,అతి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా వ్యవసాయ పనులు చేపట్టాలని గిరిజన రైతులకు ఆయన వివరించి ప్రోత్సహిస్తున్నారు.ఇందులో భాగంగా అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన మొంజగుడ గ్రామంలో గిరిజన రైతాంగానికి ఆర్గానిక్ పంటల సాగుపై సోమవారం అవగాహన కల్పించారు. వ్యవసాయంపై మెలకువలను రైతులకు కిల్లో. వెంకటరావు నేర్పించారు.ఈ సందర్భంగా గ్రామీణ వికాస్ సంస్థ వ్యవస్థాపకుడు కిల్లో.వెంకటరావు మాట్లాడుతూ నేటి రైతులు రసాయనిక ఎరువులు పంటలు పండించడంలో వినియోగిస్తుండడం పట్ల వాతావరణంకు నష్టం వాటిల్లడమే కాకుండా ఆ ఆహారం భుజించడం వల్ల అనారోగ్యానికి గురికావలసిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క రైతు ఆర్గానిక్ పంటల సాగుపై అవగాహన చేసుకుని వ్యవసాయ రంగంలో రాణించాలని కిల్లో.వెంకట రావు కోరారు.

## పద్మనాభం తహశీల్దార్ కు ఘనంగా వీడ్కోలు



**పద్మనాభం, మార్చి 02, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తహశీల్దార్ గా పనిచేసినటువంటి కాకర ఆనందరావు వీడ్కోలు కార్యక్రమాన్ని పద్మనాభ మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మనాభం టిడిపి మండల అధ్యక్షులు కోరడ రమణ, టిడిపి మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, ఎంపీపీ కంటుబోతు రాంబాబు,మాజీ జడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మనాభం మండలంలో చాలామంది తహసిల్దార్ లుగా పనిచేసి ఉన్నప్పటికీ కాకర ఆనందరావు రీసర్వే నిర్వహించినట్లు ఎవరు నిర్వహించలేకపోయారని వారు కొనియాడారు. విశాఖపట్నం జిల్లాలో అడుగంటిపోయి ఉన్న పద్మనాభం మండలాన్ని రూపురేఖలు మార్చడం కోసం చాలా చాకచక్యంగా వ్యవహరించి నట్లు వారు పేర్కొన్నారు. రాబోయే రోజులలో పద్మనాభం మండలంలో ఉన్నటువంటి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పద్మనాభం లో ఎం ఎస్ ఎం ఈ పార్కును ఏర్పాటు చేయడంలో ఎనలేని కృషి చేసినట్టు వారు కొనియాడారు. భవిష్యత్తులో తహశీల్దార్ కాకర ఆనందరావు ఇంకా ఉన్నత శిఖరాలను అవరోధించాలని, శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని మండల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ హెల్త్ ప్రాబ్లమ్ అండ్ యోగా సొల్యూషన్ పై సదస్సు



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సెంటనరీ సెలబ్రేషన్ పురస్కరించుకుని విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించ నున్నట్లు డాక్టర్ దుర్గాబాయ్ దేష్ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ. వల్లవి తెలిపారు. మార్చి 5 న 3 గంటల నుంచి 8 గంటల వరకు ఏయూ సౌత్ క్యాంపస్ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైధానంలో రంగోలి, కల్చరల్ , వకృత్వ పోటీలు, మిస్ సతవర్ నారి, ప్యానెల్ చర్చ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈసందర్భంగా సోమవారం యోగా విభాగం లో ఉమెన్స్ హెల్త్ ప్రాబ్లమ్ అండ్ యోగా సొల్యూషన్ పై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఈనెల 7 వరకు నిర్వహించడం జరుగుతుందని డిడిడిసిబ్ల్యు ఎస్ డైరెక్టర్ ఆచార్య వల్లవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏయూ యోగా విభాగం హెడ్ ఆచార్య కె. రమేష్ బాబు, కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సివల్ ఆచార్య సీతామాణిక్యం,డీన్ ఔట్ రీచ్, డాక్టర్ ఉష తదితరులు వున్నారు.

# కార్యకర్తకు అండగా వాసుపల్లి

**– ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 5000 సాయం**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** దక్షిణ వైసిపి ప్రజల ఆపద్బాంధవుడు, పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కార్యకర్తకు రూ. 5000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు ద్వారా విషయం తెలుసుకొని పార్టీ కార్యకర్త ముగుడ రాజేష్ ఇంటికి వెళ్లి మెడికల్ ఖర్చులకు సొంత నిధులతో రూ.5000 అందజేసి పరామర్శించారు. ఇటీవల ఆకస్మికంగా పెరాల్సిస్ రావడంతో కేజీహెచ్ లో జాయిన్ అయ్యారు. పేదరికం మరోపక్క కుటుంబానికి పెద్ద మంచాన పడడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తెలుసుకుని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబానికి భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండాలని త్వరగా మళ్ళీ పూర్తి ఆరోగ్యం కోలుకోవాలని కార్యకర్తతో కాసేపు మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని, తాను కూడా వారి కష్టాల్లో అందుబాటులో ఉంటానని వాసుపల్లి గణేష్కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బెవరా మహేష్ జిల్లా యూత్ జెనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి సౌత్ బీసీ బొండాడ వెంకట రమణ 29వ వార్డు వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులుసారిపిల్లి రమణేశ్వర్ 29వ వార్డు సచివాలయం ప్రెసిడెంట్ ఉరిమిటి సతీష్ 29, వ ట్రేడ్ యూనియను జెనరల్ సెక్రటరీ గండివలస శ్రీనివాస్ మరియు బూత్ కమిటీ సభ్యులు గోపి టీ స్టాల్ గోపి, సురవరపు బాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషాభివృద్ధికి గవర్నర్ అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 2, మేజర్‌న్యూస్:** మాజీ పార్లమెంట్ సభ్యుడు మరియు విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సోమవారం అమరావతిలోని రాజ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్ లోక్ నాయక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న విస్తృత కార్యక్రమాల గురించి గవర్నర్ గారికి వివరించారు. ముఖ్యంగా సాహిత్య ప్రోత్సాహం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, మరియు దేశవ్యాప్తంగా అర్థవంతమైన సామాజిక ఉద్యమాలకు మద్దతు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. జాతీయ సమైక్యతకు మరియు భాషా సౌహార్దతకు తోడ్పడుతున్న రచయితలు, పండితులు, సాంస్కృతిక రాయబారులను ప్రోత్సహించడంలో ఫౌండేషన్ నిరంతర కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. తెలుగు భాషాభివృద్ధికి గవర్నర్ అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు. ముఖ్యంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా తెలుగు సాహిత్యం మరియు సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెరిగిందని ఆయన ప్రశంసించారు.

# యువతకు స్ఫూర్తిగా వన్ ఇండియా రన్

**– విశాఖ చేరుకున్న అథ్లెట్ ఓం సతీజా**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** భారతీయ-ఆస్ట్రేలియన్ ఎండ్యూరెన్స్ అథ్లెట్ ఓం సతీజా చేపట్టిన “వన్ ఇండియా రన్” సోమవారం విశాఖపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా ఫోర్ పాయింట్స్ బై షెరటాన్ హోటల్ బాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. యువతలో స్ఫూర్తి నింపడం, సమాజ సేవకు ప్రోత్సాహం కల్పించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా 5,000 కిలోమీటర్ల పరుగు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగుతున్న ఈ పరుగు ద్వారా భారతదేశ తూర్పు తీరం వెంబడి పరుగెత్తిన తొలి వ్యక్తిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32 రోజుల్లో 1,520 కిలోమీటర్లు పూర్తి చేసి రోజుకు సుమారు 50 కిలోమీటర్ల వేగంతో పరుగు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్ ఫౌండేషన్ కోసం రూ.60 లక్షల నిధులు సేకరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాలు మరియు కుష్టు వ్యాధి ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం ఈ నిధులు వినియోగించబడనున్నాయని తెలిపారు. ఇప్పటికే దాదాపు రూ.20 లక్షలు సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై అవగాహన పెరుగుతుందని ఓం సతీజా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టరేట్లో ఫిర్యాదు

**ఆనందపురం, మార్చ్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో సర్వేనెంబర్ 276 పి లో 50 సెంట్లు ప్రభుత్వ భూమును కబ్జా చేశారని విశాఖపట్నం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో కలెక్టర్ హరేంధీర ప్రసాద్ కు. చెన్నా సత్యం ఫిర్యాదు చేశారు. పి .ఎర్రయ్య అనే వ్యక్తి గతంలో మామిడి మొక్కలు వేశారు అప్పట్లో రెవెన్యూ అధికారులు మార్పు రాలేదని మరల ఈనెల ఒకటో తేదీన ప్రభుత్వ భూములు మరల పనులు పునరావృతం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు తెలిపారు.

# ఆల్ ఇండియా యూనివర్శిటీ బాడి బిల్డింగ్ కి 115 యూనివర్శిటిలు

**– 520 మంది క్రీడాకారులు 155 మంది ఆఫీసియల్స్ హాజరు**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న ఆల్ ఇండియా యూనివర్శిటి బాడీ బిల్డింగ్ పురుషుల పోటీలు కు దేశ వ్యాప్తంగా 115 యూనివర్శిటీల నుంచి 520 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ వెల్లడించారు. సోమవారం ఏయూ ప్లాటినమ్ జూబ్లీ బిల్డింగ్ లో వివిధ యూనివర్శిటీ ల మేనేజర్స్, కోచ్ ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్ అధ్యక్షత వహించి మాట్లాడు తూ క్రీడా రూల్స్ రెగ్యులేషన్స్ గురించి వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్శిటీల నుంచి 155 మంది జట్టు మేనేజర్స్ కోచ్లు హాజరయ్యారన్నారు. వీరందరిని అభినందనలు తెలివుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాలన్నారు. అలాగే విశాఖ పర్యాటక ప్రాంతంను పర్యటించవచ్చున్నారు. ఈ నెల 3 వ తేదీన ఉదయం 9 గంటలకు ఎఐఐయు బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం అవుతాయని క్రీడాకారులు అందరూ తమ కు కేటాయించిన స్థానాల్లో ఉండాలన్నారు. ఏయూ బాడీ బిల్డింగ్ పూర్వ కోచ్, ఐబిబిఎఫ్ జడ్జి డాక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ 60 కేజీలు, 65 కేజీలు 70 కేజీలు, 75 కేజీలు, 80 కేజీలు, 85 కేజీలు, 90 కేజీ లు, 90 ప్లస్ కేజీలో శరీర సౌష్టవ పోటీలు జరుగుతాయన్నారు. ఈపోటీల్లో విజేతలకు ఈనెల 4 వ తేదీన ఛాంపియన్ షిప్ తోపాటు మెడల్స్ ముఖ్యఅతిథుల చేతులు మీదుగా అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎపిబిబిఎ ప్రెసిడెంట్ పౌండర్ కె. గురునాధరావు, ఐపిబిఎఫ్ జోగా కిరణ్ నేషనల్ ఎ క్లాష్ క్రీడా జడ్జి, ఐబిబిఎఫ్ నేషనల్ ఎ క్లాష్ క్రీడా జడ్జి టి రాము, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి, టోర్ని ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు డాక్టర్. వై. శ్రీనివాసరావు, వివిధ యూనివర్శిటి జట్టు మేనేజర్స్ కోచ్లు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**– ఏడువాక కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



**ఆరిలోవ, మార్చి 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డు సెక్టర్ 4, దుర్గా బజార్ సమీపంలో కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు టీడీపీ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు జన్మదినం సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర మాట్లాడుతూ పేదలకు మేలు చేసే ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు నుఅభినందించారు. అనంతరం ఏడువాక వార్డు నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేశారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ తర్వాత ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ,విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పాత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి,వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, టిడిపి సీనియర్ నాయకులు గాడి సత్యం మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ని అభినందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సెల్లార్ ఫ్లోర్లలో మూడు ఆక్రమణల తొలగింపులు

**- సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలి - జీవీఎంసీ సీసీపీ ఎ.ప్రభాకర్ రావు**




**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో వ్యాపారాలకు వినియోగిస్తున్న 3 ఆక్రమణలను సోమవారం తొలగించడం జరిగిందని, సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నందువలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఇప్పటికే ప్రారంభమైన ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వెస్ట్ జోనులో 3 సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వెస్ట్ జోనులో 91వ వార్డులో గోపాలపట్నం వద్ద రామకృష్ణ నగర్ లో గ్రిల్స్ తో మూసివేయబడిన సెల్లార్ ఫ్లోర్ లో గ్రిల్స్ ను తొలగించడం, సెల్లార్ ఫ్లోర్ లో వున్న టివిఎస్ షో రూమ్ సర్వీస్ సెంటర్ తొలగించడం, నేతాజీ స్ట్రీట్ లో సెల్లార్ ఫ్లోర్ లో వున్న స్టాఫ్ లాకర్స్ ను, టైలరింగ్ ఎక్విప్మెంట్ తొలగించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. నగరంలో ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రియల్ చందన్ లేపనంతో సంతూర్ అగర్‌బత్తీలు

**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** విప్రో కన్స్యూమర్ కేర్ & లైటింగ్ యొక్క ప్రధాన ఉత్పత్తి అయిన సంతూర్, రియల్ చందన లేపనంతో తయారు చేసిన 'సంతూర్ అగర్‌బత్తీ'లను విడుదల చేయడం ద్వారా అగర్‌బత్తీల విభాగంలోకి ప్రవేశించింది. చందనం (గంధం) ఆధారిత ఉత్పత్తులతో దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, సంతూర్ ఇప్పుడు నూతనంగా గృహ సుగంధ విభాగంలోకి విస్తరించింది. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులలో చందనాన్ని ఉపయోగించడంలో సంతూర్ దశాబ్దాలుగా పేరుగాంచింది. ఈ నూతన ఉత్పాదకథతో, సంతూర్ తన వ్యాపార వారసత్వ విలువలను అగర్‌బత్తీల విభాగంలోకి విస్తరిస్తోంది. దేవాలయాలు మరియు ఇళ్లలో సాంప్రదాయకంగా ఉపయోగించే రియల్ చందన్ లేపనంను ఈ అగర్‌బత్తీల తయారీలో కీలక పదార్థంగా ఉపయోగించారు.

# పెట్టుబడుల ముసుగులో భూదోపిడీ

**: కెకె రాజు ఆరోపణలు - 99 పైసలకే 30 ఎకరాలు కేటాయింపు**

**- బోగస్ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములా?**



**విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు లికెకె రాజులి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. పెట్టుబడుల పేరుతో విలువైన ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు కేటాయిస్తూ భారీ భూదోపిడీ జరుగుతోందని ఆయన విమర్శించారు.

### - ఏఎస్ఐపీకి 99 పైసలకే 30 ఎకరాలు?

విశాఖపట్నంలోని తర్లువాడ గ్రామంలో ఉన్న 30 ఎకరాల భూమిని అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్డ్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) అనే కంపెనీకి కేవలం 99 పైసలకే కేటాయించారని కెకె రాజు ఆరోపించారు. ఆ భూమి బహిరంగ మార్కెట్‌లో ఎకరానికి సుమారు రూ.5 కోట్లు పలుకుతుందని, మొత్తం విలువ దాదాపు రూ.150 కోట్లు అవుతుందని తెలిపారు. కేవలం రూ.30 కోట్ల ఆథరైజ్డ్ క్యాపిటల్, రూ.15.17 కోట్ల పెయిడ్-అప్ క్యాపిటల్ ఉన్న కంపెనీ రూ.2,387 కోట్ల పెట్టుబడి ఎలా పెడుతుందని ప్రశ్నించారు. 1000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

### - గత కేటాయింపులపై విమర్శలు

ఇంతకు ముందు కూడా ఉర్సా, సత్వా, ఏఎన్ఎస్ఆర్, రహేజా, కపిల్ వంటి కంపెనీలకు రూపాయికే ఎకరా భూములు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ వేలంలో సత్వా సంస్థ ఎకరా రూ.174.60 కోట్లకు భూమి కొనుగోలు చేసిన దృష్టాంతాన్ని చూపిస్తూ, విశాఖలో మాత్రం వేల కోట్ల విలువైన భూములు 99 పైసలకే కేటాయించడం అన్యాయమని అన్నారు.

### - "చిత్తశుద్ధి ఉంటే బహిరంగ వేలం నిర్వహించాలి"

విశాఖ అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం భూములను బహిరంగ వేలం ద్వారా కేటాయించాలని కెకె రాజు డిమాండ్ చేశారు. అలా చేస్తే నిజమైన పెట్టుబడిదారులు ముందుకు వచ్చి తక్షణమే ప్రాజెక్టులు ప్రారంభిస్తారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

### - అమరావతి--విశాఖ రాజకీయ కోణం?

విశాఖ అభివృద్ధి చెందితే అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం ఉంటుందనే భయంతో ఫేక్ కంపెనీల ముసుగులో భూముల కేటాయింపులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. బహిరంగ వేలం నిర్వహిస్తే ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల కేటాయింపులపై పారదర్శకత లేకపోతే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని లికెకె రాజులి స్పష్టం చేశారు.

# పీజీఆర్ఎస్ వేదికగా అందే వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**



**విశాఖపట్నం, మార్చి 02, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ సమర్థ వేదికగా నిలవాలని, ఆ వేదిక ద్వారా అందే ప్రతి వినతిని సత్వరంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజా వినతులను అత్యంత బాధ్యతతో స్వీకరించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ హెచ్వోడీ తన శాఖకు సంబంధించిన వినతులపై వ్యక్తిగతంగా పర్యవేక్షణ వహించి, పెండింగ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారుతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ వివాదాలు, పెన్షన్, రేషన్ కార్డు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యంగా తీసుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమస్యలను సమగ్రంగా విని సరైన పరిష్కారం చూపటం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. సాధారణ పీజీఆర్ఎస్‌కు 224, రెవెన్యూ క్లినిక్‌కు 61 వినతులు సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సాధారణ పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి 224 వినతులు వచ్చాయి. అందులో జీవీఎంసీకు చెందినవి 88, పోలీస్ శాఖకు సంబంధించినవి 19, ఇతర శాఖలకు సంబంధించినవి 117 ఉన్నాయి. ఇదిలా ఉండగా వీసీ హాలులో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు 61 వినతులు అందాయి. రెండు కార్యక్రమాలకు కలిపి మొత్తం 285 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీ సత్యవేణి, విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, ఆయా మండల తహశీల్దార్లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు హాజరై అందిన వినతులపై తక్షణ చర్యలు ప్రారంభించారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 43 ఫిర్యాదులు

**- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్**



**విశాఖపట్నం, మార్చి 02, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి 43 ఫిర్యాదులు వచ్చినట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో 45 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ సరఫరా కూ సంబందించి లో-వోల్టేజ్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్ టాప్ సోలార్, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, విద్యుత్ స్తంభాల మధ్య వైర్లు వేలాడుతుండడం, సిబ్బంది కొరత, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎంలు వి.విజయలలిత, ఎల్.దైవప్రసాద్, జీఎం ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.